



నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**అనంతపురం శ్రీ సత్యసాయి**

బుధవారం, 04 జూన్ 2025

పేజీలు 11


# పల్లె పల్లెలో ఐపాయ్!!

- స్ఫూర్తిదాత ఓ చంద్రన్నా పల్లె అరాచకాలు చూడన్నా..
- కుప్పలు తెప్పలుగా బాహ్య ప్రపంచంలోకి బాధితులు
- కూటమి కడుపు కొట్టి వైసిపికి దోచి పెడుతూ..
- పైకి పసుపు చొక్క లోలోనంతా నీలిరంగే పక్కా
- వాస్తవాలు రాసే పాత్రికేయులపై దాడులకు ప్రయత్నాలు
- ప్రజలకు చేరువ కాకుండా కూటమి శ్రేణుల్లోనే చిచ్చు
- సొ”సైటీ మాయాజాలం, భూ కబ్జాలు, వైసిపితో కమిషన్లపై సర్వత్రా చర్చ
- కూటమి ముఖ్య నేతలే తమకు న్యాయం చేయాలంటున్న కార్యకర్తలు









**అనంతపురం, మేజర్ న్యూస్ (నెట్వర్క్):** ఆయన వేసుకునేది.. పైకి మాత్రం ‘పచ్చ’ చొక్కా.. కానీ లోపల చేసే పనులన్నీ ‘నీలిరంగు’ శ్రేణులకే.. ఇది మాత్రం పక్కా!’...

ఈ మాట అంటున్నది సాక్షాత్తూ కూటమి నాయకులు మాత్రమే కాదు... అటు.. ప్రధాన ప్రతిపక్షం వైసీపీ శ్రేణులు, సామాన్య ప్రజల్లో కూడా ఇదే విమర్శ బలంగా వినిపిస్తోంది. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి అండ్ కో చేస్తున్న రాజకీయ అరాచకాల వల్ల పుట్టపర్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వానికి ఏడాదిలోపే కావలసిన అంత చెడ్డ పేరు వచ్చేసిందని పలువురు టీడీపీ కార్యకర్తలే బహిరంగంగా విమర్శిస్తున్నారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఇందుకు ‘పల్లె’త్తు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

### చెప్పుడు’ మాటలు విని ‘ తప్పుడు’ పనులకు సై ..

టీడీపీ అధిష్టానం గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వకుండా పక్కన పెట్టినా... మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డికి బుద్ధి రాలేదని సొంత పార్టీ నాయకులే కొందరు బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని ‘డమ్మీ’ని చేసి... టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా పుట్టపర్తిలో కూటమి నేతలతో పాటు ప్రజలు, అధికారులపైన పెత్తనం చెలాయిస్తున్నారని పలువురు పల్లె బాధితులు ‘మేజర్ న్యూస్’తో ఆవేదన వ్యక్తం చేశారు. తన అరాచకాలను ప్రశ్నించేవారు సొంత పార్టీ వారైనా సరే.. అమాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని కొందరు తెలుగుదేశం పార్టీకి సేవలందించిన యువకులు వాపోయారు. పల్లె అండ్ కో చేస్తున్న దౌర్జన్యాలు, భూ కబ్జాలపై వాస్తవాలతో కూడిన వార్తలు రాసే విలేకరులపై దాడులు చేసేలా మాజీ మంత్రి తన అనుచరులను పురిగొల్పుతున్నారట. కోటరీ చెప్పుడు మాటలు విని.. తప్పుడు పనులకు ‘సై’ అంటున్నట్లు కూటమి వర్గాలు చెబుతున్నాయి. ““పల్లె’.. పైకి మాత్రమే చాలా సైలెంట్. లోలోపల చేసేదంతా వైలెంట్... “ అని ఆయనకు గతంలో చాలా దగ్గరగా పనిచేసిన టిడిపి నేతలే చెబుతుండడం గమనార్హం. తన అక్రమాలకు అడ్డు వచ్చేవారు.. సొంత పార్టీ వారైనా.. పాత్రికేయులైనా... సామాజిక కార్యకర్తలైనా... మొదటతన అనుచరులతో వారిని బెదిరిస్తారట. తన చెంచాలతో సోషల్ మీడియాలో వారి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంశాలతో దాడి చేయిస్తూ వ్యక్తిత్వ సహననానికి పాల్పడతారట. అప్పటికీ మాట వినకపోతే పోలీసులపై ఒత్తిడి తెచ్చి .. వారిపై అక్రమ కేసులు పెట్టిస్తారట. కాపు కాచి దాడులు చేయిస్తారట. గత 15 సంవత్సరాలుగా కొన్ని కొన్ని సార్లు డబ్బు ఎరగా వేసి, దారికి రాని వారిపై ఎన్నెన్నో దౌర్జన్యాలు, అరాచకాలు సాగిస్తున్న ‘పల్లె’ రఘునాథ రెడ్డి ప్రధాన ప్రతిపక్ష నేతలతో చేతులు కలిపి తమకు అన్యాయం చేశారని పుట్టపర్తి ప్రాంతానికి చెందిన కొందరు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆ మాజీ మంత్రి సాగిస్తున్న దందాలు కొన్ని కూటమి

మిగతా 4లో

# ట్రిల్లిస్ బాదుడే బాదుడు...

## ప్రీ ప్రైమరీ నుండి పదవ తరగతి వరకు ఫీజుల మోత...

### - అనుమతులు లేని కరికులమ్ బోధన

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ట్రిల్లిస్ విద్యా ప్రమాణాల సంగతి అటు ఉంచితే ఇక్కడ చదవడాన్ని ఓ స్టేటస్ సింబల్ గా ఎస్టాబ్లిష్ చేయడంలో విద్యాసంస్థల యాజమాన్యం విజయవంతంగా విజయవంతమైంది. ఓ కార్పొరేట్ లుక్ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్న ఈ విద్యాసంస్థలో లోసుగులు కుప్పలు తెప్పలుగా వెలుగులోకి వస్తున్నాయి. వాటన్నిటిని ఏమాత్రం ఆత్ర పడకుండా విద్యాశాఖ అధికారులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పూస కుట్టినట్టుగా అర్థమయ్యే విధంగా వరస కథనాల రూపంలో నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ పాఠకుల ముందుకు తీసుకు రాబోతోంది. విద్య హక్కు చట్టాన్ని అతిక్రమించడంలో ఎప్పుడు ఒక అడుగు ముందే ఉండే ట్రిల్లిస్ ఫీజుల బాదుడులో కూడా అంతకుమించి

మిగతా 8లో





## కూటమి సంబరం..





# వైసిపి గరం గరం..



- సంక్రాంతి.. దీపావళిని తలపించేలా జనసేన కార్యక్రమాలు
- ఏడాది పాలన వైఫల్యాలను ఎండగడుతూ వైసిపి వెన్నుపోటు దినం..
- నేడు అనంతపురం చెన్నకేశవ స్వామి దేవాలయం నుండి కలెక్టరేట్ వరకు వైకాపా భారీ ర్యాలీ
- పోటాపోటీ కార్యక్రమాలతో వేడెక్కుతున్న రాజకీయం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : చాలా రోజుల తర్వాత రాజకీయాలు వేడెక్కుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి నేటికీ ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా జనసేన పార్టీ సుపరిపాలన మొదలై ఏడాది పేరిట సంక్రాంతి దీపావళి పండుగలను తలపించేలా సంబర వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని ఆ పార్టీ అధిష్టానం పిలుపునిచ్చింది. అలాగే ఈ కార్యక్రమాలలో ఎన్డీఏ కూటమిలోని భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులను ఆహ్వానించాలని సూచించింది. ఇదే నేపథ్యంలో జిల్లా కేంద్రమైన అనంతపురంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపురం పంచాయతీ ఏ ఎస్ ఆర్ నగర్ లో సంక్రాంతిని తలపించేలా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేయనున్నారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు స్థానిక సప్తగిరి సర్కిల్లో దీపావళిని తలపించే విధంగా బాణాసంచా కాల్చి సంబరాలు చేయనున్నారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాలను, ప్రజలకు చేకూర్చిన లబ్ధిని వివరించనున్నారు. ఇదే నేపథ్యంలో వైసిపి గరం గరం అవుతోంది. జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైసిపి అధిష్టానం ఆదేశాలు ఇచ్చింది. వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు స్థానిక చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద నుండి

మిగతా 2లో

## మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్తు అంధకారం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మత్తు పదార్థాల వినియోగంతో.... యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందని.... వాటికి దూరంగా ఉండాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల దుష్ప్రరిణామాలపై జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి బి. వినోద్ ఆధ్వర్యంలో అశోక్ నగర్ లో ఉన్న ఇండోర్ స్టేడియంలో యువతకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి యువతకు మత్తు బానిస వల్ల జరిగే దుష్ప్రరిణామలు, మానసిక సమస్యలు, కౌన్సిలింగ్ అవసరం పై విలువైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ కమిటీ సభ్యులు హనుమంతు మత్తు పదార్థాలు వాడినట్లయితే తీసుకోవాల్సిన చర్యలు, శిక్షల గురించి వివరించారు. అనంతరం కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

## కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి



అనంతపురం మేజర్ న్యూస్ : నగరంలోని రాణి నగర్ 15వ సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలోని కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా వారు పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. వారికి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తూ ఏదైనా సంఘటన జరిగినప్పుడు వారి కుటుంబ సభ్యులకు తెలియజేయాలని వారికి తెలిపారు. థర్డ్ సెక్టార్ రాణి నగర్ అంగన్వాడీ కేంద్రాలలో 15వ సచివాలయంలో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది కిశోర బాలికలు వీరికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత బ్యాడ్ టచ్ గుడ్డు టచ్ ఇలాంటి విషయాలు ఎమ్మెస్ కే సూపర్వైజర్ విజయ లక్ష్మి అంగన్వాడి వర్కర్లు వరలక్ష్మి ఆరిఫా జయలక్ష్మి లక్ష్మీనరసమ్మ పాల్గొనడం అయినది.

## 5న వైభవంగా మురడి ఆంజనేయ స్వామి కళ్యాణ మండపం ప్రారంభం





డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : దాదాపు 12 ఏళ్ల క్రితం ఆగిపోయిన హీరేహాళ్ మండలంలోని మురడి ఆంజనేయ స్వామి కళ్యాణ మండపం ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంలో పూర్తయింది అన్నదాంట్లో సందేహం లేదు. వివరాలకు వెళితే... మండలంలోని మురడి పంచాయతీలో 12 ఏళ్ల క్రితం అర్ధంతరంగా ఆగిపోయిన కళ్యాణ మండపాన్ని టీడీపీ నాయకుడు ఎంపిటిసి తలారి గంగాధర్ తన భుజస్కంధాలపై వేసుకుని పలువురు దాతలతో చేయి చేయి కలిపి ఎట్టకేలకు కళ్యాణ మండప నిర్మాణం పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో జూన్ 5వ తేదీన అంగరంగ వైభవంగా కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే రోజున ఉచిత వివాహాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అంతర్జాతీయ స్థాయి క్రీడల శిక్షణ కోసం దివ్యాంగ అథ్లెట్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ క్రీడా పోటీల్లో దివ్యాంగులు రాణించేందుకు సిద్ధం చేయడం కోసం... దేశంలోని మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్లో ఉన్న అటల్ బిహారీ వాచ్ పాయ్ శారీర దివ్యంగా శిక్షణ కేంద్రంలో దివ్యాంగ అథ్లెట్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి బి. వినోద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కేంద్రంలో ప్రపంచ స్థాయి శిక్షణ, వసతి, క్రీడాకిట్లు, ఆహార మద్దతు, పోటీ అనుభవం, ఇక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, అంతర్జాతీయ పోటీలకు పారా అథ్లెట్లను సిద్ధం చేయడమే ఈ శిక్షణ కేంద్రం ఉద్దేశం అన్నారు. ప్రతిభ ఆధారంగా అథ్లెట్లకు ఒక సంవత్సరం హాస్టల్లో ఉండే అవకాశం లభిస్తుందని, సీట్లు పరిమిత సంఖ్యలో ఉన్నాయని అన్నారు. ఈనెల 10వ తేదీలోపు అటల్ బిహారీ వాజ్ పాయ్ ట్రైనింగ్ సెంటర్ ఫర్ డిజేబిలిటీ స్పోర్ట్స్, ఐ ఐ టిఎం, మోతీనా లింక్ రోడ్, గ్వాలియర్, మధ్యప్రదేశ్- 474005 చిరునామాకు పోస్ట్ ద్వారా దరఖాస్తులను పంపాలని తెలిపారు. ఇతర వివరాల కోసం వెబ్ సైట్ లను సంప్రదించాలని, ఫోన్ నెం.0751-2991397 కు సంప్రదించాలని ఏడీ తెలిపారు. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, ఫుట్ బాల్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్ క్రీడల ను రెఫర్ చేయబడతాయని, దివ్యంగ అథ్లెట్స్ వయసు పద్దోడు నుండి 25 సంవత్సరాలు మధ్య ఉండాలని, హరత ప్రమాణాలు జాతీయ అంతర్జాతీయ క్లాసిఫికేషన్, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం, జాతీయ లేదా రాష్ట్రస్థాయి పతక విజేతలై ఉండాలన్నారు. దివ్యంగా అథ్లెట్స్ క్రింది వాటిని గమనించాలని, శిక్షణలో తమ వసతి ఏర్పాట్లను స్వయంగా చూసుకోవాలని, ముందుగా వచ్చే వారికే ప్రాధాన్యత ప్రతిపాదికన సీట్లు అందుబాటులో ఉంటాయని, క్రీడ అర్హత పరీక్షల సమయంలో భోజనంను ఆటగాళ్లు ఏర్పాటు చేసుకోవాలని కేడి తెలిపారు.

# వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేయాలి

### - అనంతపురం రూరల్ తహశీల్దార్ మోహన్ కుమార్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ చౌక ధాన్య దుకాణ డీలరు తప్పనిసరిగా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులను అందజేయాలని మండల తహశీల్దార్ మోహన్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన రాచానుపల్లి పంచాయతీలోని సిండికేట్ నగర్, రాచానుపల్లి చౌక ధాన్య దుకాణాలను తనిఖీ చేశారు. మీ పరిధిలో ఎంతమంది వృద్ధులు, వికలాంగులు ఉన్నారని డీలర్లు ఆదినారాయణ, కుల్లాయప్పలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహశీల్దార్ డీలర్లతో కలిసి పలువురు వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులను అందజేశారు. తహశీల్దార్ మోహన్ కుమార్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు చౌక ధాన్య దుకాణాలకు వెళ్లి క్యూలలో నిలబడలేరని... వారు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించిందని ఆయన తెలియజేశారు. వృద్ధులు, వికలాంగులు రేషన్ సరుకులు కోసం చౌక ధాన్య దుకాణాలకు వెళ్లి అవస్థలు పడవద్దని.... ఇంటి వద్దకే సరుకులు వస్తాయని, ఎవరైనా డీలర్లు రేషన్ సరుకులు ఇంటి వద్దకు పంపిణీ చేయకపోతే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. మండలంలో ఇంకా చాలా ప్రభుత్వ చౌక ధాన్య దుకాణాలకు రేషన్ సరుకులు రావాల్సి ఉందని, ప్రస్తుతం కొన్ని దుకాణాలలో బఫర్ స్టాక్ ఉందని, డీలర్లు ఆ సరుకులు కూడా నిలువ చేసుకోకుండా వెంటనే కార్డుదారులందరికీ పంపిణీ చేయాలని తహసీల్దార్ తెలియజేశారు. రేషన్ సరుకుల పంపిణీలో ప్రజలను ఇబ్బందిని గురి చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత డీలర్ల దేనని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచానుపల్లి విఆర్ఓ వెంకట నరసయ్య, డీలర్లు, పాల్గొన్నారు.

# కూటమి సంబరం.. వైసిపి గరం గరం..

మొదటి పేజీ తరువాయి







కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించనుంది. అధికారంలోకి వచ్చేందుకు తెలుగుదేశం జనసేన బిజెపి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే.. ఇంతకాలం ఏ విధంగా వివిధ పథకాలను అమలు చేయకుండా మభ్యపెట్టారో ఎకరవు పెట్టనున్నారు. ఏదేమైనప్పటికీ.. కూటమి సంబరం.. వైసిపి గరం గరం గా ఒకే రోజు పోటీ కార్యక్రమాలతో చాలా రోజుల తర్వాత రాజకీయం వేడెక్కబోతోందని విశ్లేషకులు అంటున్నారు.

## భారీగా పిడిఎఫ్ రైస్ పట్టివేత

### – 200 ప్యాకెట్స్‌ను సీజ్ చేసిన అధికారులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** అక్రమంగాభారీగా నిల్వచేసిన ప్రభుత్వం పేదలకు అందించే (పీడీఎఫ్) రేషన్ బియ్యాన్ని రూరల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులవివరాల మేరకు తాడిపత్రి రూరల్ పరిధిలోని గన్నే వారి పల్లి కాలనీ లో తాడిపత్రి తాసిల్దార్ రజాక్ వలి, సి.ఎస్.డి.టి మారుతి ప్రసాద్ కు రాబడిన సమాచారం మేరకు దుర్గమ్మ గుడి వద్ద రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబు తన సిబ్బందితో కలిసి ఒక ఇంటిలో మంగళవారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా అక్రమంగా నిలువచేసిన 200 ప్లాస్టిక్ బ్యాగులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ ను సి.ఎస్.డి.టి మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలోసీజ్ చేసి గుంతకల్లు స్టాక్ పాయింట్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఆళ్లగడ్డకు చెందిన చక్రపాణి అనే వ్యక్తి ఒక గదిని బాడుగకు తీసుకొని నజీర్, గంగాధర్, వేణుగోపాల్ అనే వ్యక్తుల ద్వారా ప్రజల వద్ద నుండి పి.డి.యస్ రైస్ సేకరించి ఈ అక్రమ రేషన్ రవాణా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వృద్ధురాలి ఇంటికి రేషన్ పంపిణీ

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌనకుంట గ్రామం నందు రేషన్ షాపును తాసిల్దార్ లక్ష్మీనరసింహం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం కృష్ణవృద్ధురాలు లింగమ్మ కు స్వయాన తాసిల్దార్ లక్ష్మీనరసింహం మరియు డీలర్ నాగరాజు ఇంటి వద్దకే తీసుకెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రేషన్ షాపులను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వినియోగదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తారని, రేషన్ షాపుల వద్ద ఒక క్యూఆర్ కోడ్ కూడా పెట్టించి, వినియోగదారులు ఏదైనా ఫిర్యాదు చేయాలనుకుంటే డైరెక్ట్ గా స్కాన్ చేసి తమ సమస్యలు చెప్పుకోవచ్చని అలానే దివ్యాంగులు, వృద్ధుల కోసం సెపరేట్ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేయాలని డీలర్లకు తాసిల్దార్ సూచించారు.

## నేడు వెన్నుపోటు దినం ర్యాలీని జయప్రదం చేయండి

### –వైసీపీ యువజన విభాగం నాయకుల పిలుపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న వెన్నుపోటు దినము ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా యువత తరలివచ్చి జయప్రదం చేయా ని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు యూ. మాదన్ మోహన్ రెడ్డి, లింగారెడ్డి, మారుతి నాయు డు, దాదా కలందర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో వారు వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల పేరుతో... అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన.... ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేసిందని ధ్వజమెత్తారు. ప్రజలు కుటుంబ ప్రభుత్వం మోసాన్ని గమనిస్తున్నారని... తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.



## అతి సార నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచాలి

**వైద్యాధికారి డాక్టర్ పావని**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కలుషితమైన, ఎక్కువ కాలం నిల్వ ఉంచిన ఆహారాన్ని భోజనంగా తీసుకుంటే అతిసార ప్రభలే ప్రమాదం పొంచి ఉందని, అతిసార నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల అతిసార బారిన పడే ప్రమాదం ఉందని, చిన్నపిల్లలు, వయసు మళ్ళిన వారిలో ఎక్కువ అతిసార మరణాలు చోటు చేసుకుంటాయని సూచించారు.ఆశా ఈ యాప్ సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలకు అవసరమైన కిట్లు తగినంత స్థాయిలో నిల్వ ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం సి హెచ్ ఓ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ

**-ఎస్ఎల్ఎన్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు పట్టణంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ, రోడ్డు నిర్మాణ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని పంచాయితీ గౌరవ సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, మీసుగ రామాంజనేయులు తెలిపారు. పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ టైలర్ భాష ఇంటి నుంచి బొగ్గుల తిమ్మరాజు ఇంటి వరకు రూ.1.50లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు తెదేపా నాయకులు స్థానికులతో కలిసి భూమి పూజ చేశారు. గత కొన్నేళ్లుగా కాలనీవాసులు రహదారి సక్రమంగా లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రాయం పల్లి ప్రభాకర్, మాజీ వార్డు సభ్యులు బేల్దార్ భాష, కరెంటు రమేష్, చాకలి గురు స్వామి, గుజిరి అబ్దుల్లా, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రతి రేషన్ దుకాణాలలో ప్రతినెలా 15వ తేదీ వరకు ప్రతి రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులను అందజేస్తున్నట్లు, వికలాంగులు, 60 సంవత్సరాలు నిండిన వృద్ధులు, అనారోగ్యంతో బాధపడే వారికి ఇంటికి వెళ్లి రేషన్ ను అందజేస్తున్నట్లు తహసిల్దారు రమాదేవి తెలిపారు. గుంతకల్లు పట్టణంలోని తహసిల్దారు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతూ ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా కూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాలలోనే సరుకుల పంపిణీ కార్యక్రమం. ఒకటవ తేదీ నుంచి పున ప్రారంభం అయినట్లు, రేషన్ డీలర్లు ఒకటవ తేదీ నుంచి ఐదవ తేదీ లోపు వికలాంగులకు వృద్ధులకు అనారోగ్యంతో బాధపడే వారికి ఇంటికి వెళ్లి రేషన్ను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సారి బియ్యం చక్కెర రేషన్ కార్డుదారులకు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు నారాయణస్వామి పాల్గొన్నారు.

## ప్రజల దృష్టి మళ్లించడానికే వెన్నుపోటు దినం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గత వైకాపా పాలనలో జరిగిన కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే వెన్నుపోటు దినం అంటూ డ్రామాలు ఆడుతున్నారని టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది జగన్ 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదని, కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 70% హామీలను అమలు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే మెగా డీఎస్సీ, మొదటి నెలలోనే పెన్షన్ 4వేలకు పెంచడం, దీపం 2 కింద ఉచిత సిలిండర్లు, రోడ్ల గుంతలు పూడ్చివేత కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు పాల మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ అంజి, గుజరి మహమ్మద్ ఖాజా, నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు రాజకీయాలు వైయస్సార్సీపికే చెల్లు

**-అభివృద్ధిపై ఎక్కడైనా మేము సిద్ధం**
**-సవాలు విసిరిన టీడీపీ మండల నాయకులు**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈ నెల 4వ తేదీ బుధవారం వైస్సార్ పార్టీ వెన్నుపోటు దినంగా జరుపుకోవడం సిగ్గుచేటని ప్రజల తీర్పుని వెన్నుపోటు దినం అనడం ప్రజాస్వామ్యమును కించపరిచినట్లు అని మంగళవారం టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, సర్పంచ్ రామ్మోహన్, తగ్గుపర్తి రాధాకృష్ణ పేర్కొన్నారు. టిడిపి కార్యాలయం లో పత్రికా విలేకరుల సమావేశంలో మండల టీడీపీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ సోమవారం విలేకర్ల సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినా అమరావతిని కట్టలేదని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని అని అంటున్నారని అమరావతి వరకు వద్దని బెలుగుప్ప మండలంలోనే వైయస్సార్ ప్రభుత్వం 5 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పైన, కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరంలో చేసిన అభివృద్ధిపై విలేకర్ల సమక్షంలో చర్చిద్దాం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలోనే బెలుగుప్పలో స్మశానానికి దారి ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డ్రైనేజీ నిర్మించడం జరిగిందని, మండల వ్యాప్తంగా నాలుగు కోట్లతో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని, తారు రోడ్డు గోతులు పడిన చోట రోడ్డు నిర్మించడం జరిగిందని ఇందుకోసం వెన్నుపోటు దినంగా ప్రకటించాలన్నారు. 2019 నుంచి 24 వరకు వైఎస్ఆర్సిపి పాలనలో అరాచకాలని, ప్రజలకు చేసిన మోసాలను వెన్నుపోటు దినంగా ప్రకటించాలని, జగన్ తల్లిని, చెల్లిని అవమానపరిచినందుక, ఐఎఎస్, ఐపీఎస్ వైయస్సార్ ప్రభుత్వంలో రాజ్యాంగ వ్యతిరేకంగా పనిచేసినందుకు శిక్ష అనుభవిస్తున్నందుక, మన ఆంధ్రప్రదేశ్ రాజధాని లేకుండా చేసినందుక, విజయవాడలో 2022లో ఉద్యోగస్తులు ధర్నా చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేసినందుకా, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలో వేరే రాష్ట్రానికి తరలి పోయినందుక, వైయస్సార్ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం చేసినందుక, వైయస్సార్ ప్రభుత్వంలో హంద్రీనీవా కాలువకు భూములు కోల్పోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి డబ్బులు జమ చేసినందుక, వివేకానంద రెడ్డిని చంపినందుక, పెన్షన్లు 4 వేలు పెంచినందుక, 16,000 టీచర్ పోస్టులు ఇచ్చినందుక వెన్నుపోటు దినం చేసుకుంటుండేది అని అన్నారు. ఆర్డిటి సేవా సంస్థను వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాజకీయంగా వాడుకుంటుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ ఆర్డిటి విషయం మంత్రి లోకేష్ తో మాట్లాడడం జరిగిందని ఆర్డిటి విషయం ప్రాసెస్ లో ఉందన్నారు ఈ కార్యక్రమంలో జీడిపల్లి తిమ్మప్ప, దామోదర, ఆవులన్న ఎర్రిస్వామి, వెంకటస్వామి, అనిల్ కుమార్, శ్రీరంగాపురం తిప్పేస్వామి, ఎస్సీ తిప్పేస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తుకు కిశోర వికాసం శిక్షణా తరగతులు




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : బాలికల భవిష్యత్తుకు కిశోర వికాసం శిక్షణా తరగతులు భాగంగా మంగళవారం కిషోర్ బాలికలకు కౌమార బాలికల నాయకత్వం మరియు సాధికారత అనే అంశాలపైన అవగాహన కల్పించారు. స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి ఆదేశాల మేరకు డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి గుంతకల్లు జగద్గురు మఠం అంగన్వాడి సెంటర్ నందు సూపర్వైజర్ శ్రీదేవి మరియు అంగన్వాడీ టీచర్స్ భారతి మరియువివో లీడర్స్ మరియు కిషోర్ బాలికలు సమక్షంలో కిశోర బాలికల న్యాయకత్వం మరియు సాధికారత సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ కూడా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమం నందు కిషోర్ బాలికలను భాగస్వామ్యం చేసుకొని వారికి గవర్నమెంట్ వారు ఇచ్చిన అజెండా ప్రకారం అన్ని పైన తెలిపిన అన్ని విషయాలలోనూ అవగాహన కల్పించాలి అని తెలియజేయడమైనది. ఆన్లైన్ సేఫ్టీ మరియు రక్తహీనత గురించి మరియు రక్తహీనత లేకుండా తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి, సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్ భారతి, మహిళా పోలీస్, అంగన్వాడి టీచర్స్, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు నిరసన ర్యాలీకి తరలి రండి

**-మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నేటి వెన్నుపోటు నిరసన ర్యాలీ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. వెన్నుపోటు నిరసన ర్యాలీకి సంబంధించి వివరాలను మాజీ ఎమ్మెల్యే మంగళవారం విలేకరులకు వెల్లడించారు. నేడు (బుధవారం) ఉదయం 10గంటలకు స్థానిక ఉరగాద్రి చౌడేశ్వరి కళ్యాణ మండపం వద్ద నుంచి వెన్నుపోటు నిరసన ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్కడ నుంచి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని సంబంధిత వినతి పత్రాన్ని ఉరవకొండ తహసిల్దార్ కు ఇవ్వనున్నట్లు తెలిపారు. వెన్నుపోటు నిరసన ర్యాలీ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే వై విశేశ్వర్ రెడ్డి తెలిపారు.

## కౌలు రైతుల ధర్నా



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లో తహసిల్దార్ కార్యాలయం ఎదుట కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, జిల్లా నాయకులు వెంకటే శులు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, నాయకులు వెంకటేష్ లు మాట్లాడుతూ సిసిఆర్ సి 2019 చట్టం కౌలు రైతుల పాలిట శాపంగా మారిందని సిసిఆర్సి కార్డు లేనందువలన ప్రభుత్వ రికార్డులలో కౌలు రైతుల పేరు కానరాలేదు. పురుగుల మందులు, విత్తనాలకు పండిన పంటకు మార్కెట్ సౌకర్యం, గిట్టుబాటు ధర కల్పించాలని, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు షరతులు లేకుండా గ్రామ పంచనామ ఆధారంగా పది లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తూ ఆ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కౌలు చట్టం అమలు చేసే కౌలు రైతులందరికీ బ్యాంకు ద్వారా పంట రుణాలు ఇవ్వాలి. కౌలు రైతులకు దేవాలయ భూముల్లో సాగులో గతం నుండి ఉన్న వారసులకే కౌలుకి ఇవ్వాలని, వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ కు సమర్పించారు. మీ సమస్యను జిల్లా అధికారులు దృష్టి కి తెలుపుతామని డిప్యూటీ తహశీల్దార్ తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్, మండల నాయకులు సుంకన్న, జయన్న, చిన్న రామాంజి, పెద్ద రామాంజిని, లక్ష్మన్న, సుధాకర్, మహేష్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకాన్ని ఆవిష్కరించిన రూరల్ డిఎస్పి



అనంతపురం మేజర్ న్యూస్: దివ్యాంగుల హక్కుల చట్టం (తెలుగు అనువాదం) 2016 పుస్తకాన్ని అనంతపురం రూరల్ డిఎస్ పి వెంకటేశ్వర్లు ఇటుకులపల్లి ఎస్సై విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనంతపురం రూరల్ పరిధిలోని చాలా చోట్ల దివ్యాంగుల పట్ల దౌర్జన్యాలు, దూషణలు ఎక్కువవుతున్న నేపథ్యంలో డిఎస్పీని ప్రత్యేకంగా కలవడం జరిగింది. ఆయన తో కలిసి వికలాంగుల హక్కుల చట్టం 2016 లోని 92 సెక్షన్ విరివిగా ఎఫ్ఐఆర్ చేసి బాధితులకు న్యాయం చేయాలని దివ్యాంగుల సంఘం నాయకులు కోరడం జరిగింది. స్పందించిన డిఎస్పి ఏ ఒక్క వికలాంగునికి కూడా అన్యా యం జరగకుండా కచ్చితంగా అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వికలాంగుల జోలికి వెళ్లాలంటేనే భయపడే విధంగా తగిన శిక్ష అమలు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, న్యాయ సలహాదారుడు జెన్నే ఆనంద్, గౌరవ సలహాదారుడు ముత్యాలప్ప, జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్, కార్యదర్శి రాజేష్, మరియు కళ్యాణదుర్గం మండల అధ్యక్షుడు దొనస్వామి , ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మన్న, ఇతర దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో వ్యవసాయాధికారులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: వ్యవసాయాన్ని పండుగ చేయడం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త చంద్రాయుడు, రాయదుర్గం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ తెలిపారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జుంజురాంపల్లి, ఆవులదట్ల, కొండాపురం, వడ్రహొన్నూరు, వేపరాల రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం ఖరీఫ్ సాగు పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. సాగువిధానాలు, పంటల ఏర్పాట్లు, భూసార పరీక్షలు, రాయితీ విత్తనాల పంపిణీ, విత్తనాల లభ్యత, వ్యవసాయ యాంత్రిక పరికరాల అందుబాటు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఈక్రాప్ వంటి కీలక పథకాల గురించి వివరించారు. ఖరీఫ్ లో సాగు చేస్తున్న వేరుశనగ, కంది పంటలలో వచ్చే చీడపీడలు, వాటి నివారణ, నీటి యాజమాన్యం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహేంద్ర, ఉద్యానవన కేవీకే శాస్త్రవేత్తలు యుగేందర్, మల్లికార్జున, హెచ్ఓ యామిని, రైతు సేవా కేంద్రాల సిబ్బంది నాగరాజు, కాటరాజు, జ్యోతి, నాగమణి, దీప్తితో పాటు ఆయా రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులు హాజరయ్యారు.

## నేడు లాటరీ పద్ధతిలో గిరిజన గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 9 గిరిజన గురుకుల పాఠశాలల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి 3వ తరగతిలో నూతన ప్రవేశాలకు, 4,5,6,7,8,9 తరగతులలో బ్యాక్లాగ్ సీట్లను ఎస్టీ విద్యార్థులతోనే ఖాళీ సీట్లు భర్తీ చేయనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బి. రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్ల కోసం గిరిజన బాల,బాలికలు సంబంధిత పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని, ఉన్న సీట్ల కంటే అదనంగా దరఖాస్తులు వస్తే... నేడు అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలలో లాటరీ విధానం ద్వారా విద్యార్థుల ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. గిరిజన గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థిని ,విద్యార్థులు, తల్లిదండ్రులు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్లను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

## డిఫెన్స్ అకాడమీ ఏర్పాటుకై స్థల పరిశీలన



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గం పరిధిలోని చిలమత్తూరు మండలం లో టేకులోడు గ్రామ సమీపాన త్వరలో ఏర్పాటు కానున్న డిఫెన్స్ అకాడమీ సంస్థ కోసం స్థలాన్ని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇక్కడ ప్రతిష్టాత్మకంగా డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేయడం జరుగుతోందని ఎంపీ వివరించారు. జిల్లాలో ఇప్పటికే కియో పరిశ్రమ ఏర్పాటు చేసి మీ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని ఎంపీ తెలిపారు. రానున్న రోజుల్లో హిందూపురం పార్లమెంట్ పరిధిలో మరిన్ని పరిశ్రమలు తీసుకొస్తామని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 20 తో పాటు అధికారులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పల్లె రఘునాథ్ రెడ్డి.. బీసీల జోలికొస్తే ఖబడ్దార్

### – ఎంపీపీ ఆదినారాయణను వేధిస్తే ఊరుకోం

### – చర్చా వేదికలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు ఉద్ఘాటన



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : పల్లె రఘునాథ్ రెడ్డి నీ అగ్రకుల దురహంకారంతో బిసి నాయకుడు గుడ్డ మరి ఆదినారాయణ యాదవ్ జోలికి వస్తే మా ఆగ్రహావేషాలు చవిచూడాల్సి వస్తుందని, బీసీలు తలుచుకుంటే ఏమైనా చేస్తామని వారు హెచ్చరించారు. మంగళవారం అనంతపురం రాంనగర్ యాదవ కళ్యాణమండపంలో జరిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకుల చర్చా వేదికలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ జిల్లాలో ఏ ప్రజా ప్రతినిధి అయిన బీసీ ఓట్లతోనే పదవుల్లోకి ఎక్కాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ తరుణంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతుంటే మీ అగ్రకుల దురహంకారంతో వారి ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తే మేము ఊరుకోమన్నారు. ఇదే కోవలో ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ను మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భూములను కబ్జా చేసి వేధించడం సరికాదన్నారు. వేలకోట్లకు పడగలెత్తి భూ అక్రమాలకు పాల్పడుతూ బీసీ నాయకుడైన ఆది నారాయణ యాదవ్ ను వేధించడం ఎంత మేరకు సమంజసమన్నారు. నీ భూ అక్రమాలన్నీ కూడా ప్రపంచానికి తెలిసిందే అని అన్నారు. కాలేజీలను అడ్డుపెట్టుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఉపకార వేతనాలను మింగేయడం నీకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. స్కాలర్షిప్ లు, ఉపకార వేతనాలు ద్వారా కోట్ల రూపాయలకు పడగలెత్తిన విషయం ప్రజలకు తెలలుసన్నారు. కియా కార్ల ఫ్యాక్టరీ రాకముందు 2016 సంవత్సరంలో 250 ఎకరాల భూమిని ఆదినారాయణ యాదవ్ కొనుగోలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఎక్కడైనా జిల్లాలో నీకు భూములు కావాలనుకుంటే రైతులు మీద అక్రమ కేసులు బనాయించి రైతులను బెదిరించిన సంస్కృతి నీది కాదా అని వారు ప్రశ్నించారు. భూ వివాదాలను అలుసుగా తీసుకొని ఎంతోమంది సామాన్యుల భూములను తీసుకోవడం నీకు వెన్నతో పెట్టిన విద్యనేనని వారు అన్నారు. నేతి బీరకాయ లాంటి మాటల గారడితో మనుషులను మాయ చేస్తూ పార్టీల్లోనూ ప్రజలతోనూ పనులు చేసుకోవడం నీకు అలవాటేనన్నారు. పైపైకి మాత్రం మంచి మాటలు మాట్లాడతారు.. లోపల అంతా అగ్రకుల విషమేనని పల్లె పై వారు విరుచుకుపడ్డారు. నీ భూ దందాల పైన, భూ అక్రమాల పైన నీ ఆస్తుల సామ్రాజ్యమైన సొసైటీ పైన అనేక వార్తాపత్రికలలో ఎన్నో కథనాలు పుంకాను పుంకాలుగా వస్తున్నాయని ఇవన్నీ కూడా నిజము కాదా..? నిప్పు లేనిదే పొగ రాదని వారు విమర్శించారు. ఆదినారాయణ యాదవ్ కు ఏమైనా జరిగితే మేమందరం ఉన్నామని వారు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఆదినారాయణ యాదవ్ కు మద్దతుగా ఎన్ని పోరాటాల కైనా సిద్ధమని ఈ సందర్భంగా అన్నారు. ఇకనైనా పల్లె రఘునాథ్ రెడ్డి తన రాజకీయ క్రీడలో భూ దందా లు ఆక్రమాలు పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారంతో మీరు చేసే దౌర్జన్యాలు మానుకోకపోతే రాజకీయంగా తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. గుడ్డ మరి ఆదినారాయణ యాదవ్ కు మద్దతు గా ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, హంపావతి గోవిందు, శ్రీరాములు, మనోహర్, జన బలం భాష, బుడగ జంగాల సంఘం నాయకులు అంజి, దాసిగానిపల్లి కుల్లాయప్ప, ఐఎంఎం భాష, వెంకటకృష్ణ, ఆదినారాయణ, లాలు నాయక్, గోవింద నాయక్ విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో ఐపాయ్!!

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వంతో పాటు, టీడీపీ అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం.

### ' స్ఫూర్తి దాతలు సీఎం చంద్రబాబు.. నారా లోకేష్ ఇటు చూడండి ..



పుట్టపర్తి ప్రాంతంలో పల్లె రఘునాథ రెడ్డి దౌర్జన్యాల నుంచి మమ్మల్ని మీరే కాపాడాలి' అంటూ పలువురు 'పల్లె బాధితులు' మొర పెట్టుకుంటున్నారు. బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ముసుగులో... మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఈ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీని అడ్డం పెట్టుకొని లెక్కకు మించిన రూ వేలాది కోట్లు సంపాదించారని , ఆయన గతంలో రూ, 600 జీతానికి పనిచేసిన వ్యక్తి ఈరోజు అన్ని వేల కోట్లు స్వచ్ఛంద రాజకీయ సేవ చేసి ఉంటే ఎలా వచ్చాయని సొంత రక్త బంధువులు పలువురు

అభిమానులే విమర్శలకే పదును పెట్టారని తెలిసింది. సొసైటీ ప్రజా సేవకు అని బయటకు చెబుతూ లోలోన అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మార్చుకున్నాడు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లెక్కలేనని ప్రభుత్వ భూములు ఈ సొసైటీ పేరు మీద చేసుకుని రియల్ వ్యాపారం కూడా పల్లె సాగించారన్న విమర్శలు ఉన్నాయి. వాటికీ సంబంధించిన కొన్ని ఉదాహరణలు కూడా **మేజర్ న్యూస్** స్పష్టంగా పాఠకులకు వివరించాము.

### బడుగుల వెన్నుపోటు దారుడు పల్లె

### పల్లె పల్లెలో అరాచకాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తాం

### – బిజెపి నాయకులు ఆదినారాయణ యాదవ్

కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న తానే రాజు తానే బంటు అన్నట్లుగా ఏకచత్రాధి పాలన పుట్టపర్తి నియోజకవర్గం లో పల్లె తన కోటరీని అడ్డం పెట్టుకొని అవినీతి అరాచకాలు సాగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెడ్డ పేరు తీసుకుని రావడమే కాకుండా బడుగు బలహీన వర్గాలకు వెన్నుపోటు దారుడిగా తయారయ్యారని బిజెపి నాయకులు ఆదినారాయణ యాదవ్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం అనంతనగరంలోని యాదవ్ కళ్యాణ మండపంలో పల్లె అవినీతి అక్రమాలపై కుల సంఘ నాయకులతో బహిరంగ చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించారు. పల్లె తెలుగుదేశం పార్టీకి చేస్తున్న ద్రోహాన్ని, కూటమి పార్టీలోని బడుగు బలహీన శ్రేణులకు చేస్తున్న అన్యాయాన్ని తాము చూస్తూ ఊరుకోమని, ప్రశ్నించే వారిని చంపే ప్రయత్నాలకు కూడా పల్లె దిగజారుతున్నాడని ఘాటు విమర్శలు చేశారు. పల్లె అవినీతి అక్రమాలను, సొసైటీ ముసుగులో అక్రమంగా సంపాదించారు వేలాది కోట్ల ఆస్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పల్లెపై ప్రభుత్వాలు చర్యలు తీసుకునేలా దశల వారి ఉద్యమాలకు సైతం శ్రీకారం చుడతామని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.


సూర్య
18 Apr 2025 - Page 3

0 ఎకరాలు.. రూ. 80 కోట్లు..!!

మొదటి పేజీ తరువాయి

019లో రిజిస్ట్రేషన్ స్టాంప్ పేపర్లు..

18లోనే రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తప్పుడు డాక్యుమెంట్లు..

పల్లె రఘునాథరెడ్డి న... కాజేయాలని చూస...

- ఆదినారాయణ య...

## యోగాతో ఆరోగ్యం పదిలం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: క్రమం తప్పకుండా ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగ చేయడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చునని రాచానుపల్లి పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ తెలియజేశారు. మంగళవారం ఆయన కోడిమి క్రాస్ లో ఉన్న ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న యువకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత... ఆనందం, ఆరోగ్యం సాధ్యమని తెలియజేశారు. యోగ ఎలా చేయాలి, మెలుకులను ఆయన యువకులకు వివరించారు.

## యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో



కదిరి రూరల్, మేజర్ న్యూస్:ఈనెల 21న యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగానే నేడు కదిరి పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి తిరువీధుల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా తిరు వీధులను కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ పరిశీలించి, యోగ కార్యక్రమంలో పాల్గొనే పట్టణ వాసులకు, నాయకులు, అధికారులు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడంపై అధికారులతో కలిసి ఆర్డిఓ చర్చించడం జరిగింది. ఉదయం 6:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్డీవో వివరించారు. ఆర్డీవో వెంట ఆలయ వెండిదండి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో పోలప్ప, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కదిరి టౌన్, మేజర్ న్యూస్:మున్సిపల్ పరిధిలోని కుటాగుల్ల వద్ద జరుగుతున్న కొత్త రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా పాత విద్యుత్ లైన్ స్థానంలో కొత్త లైన్ ఏర్పాటు చేయడం జరుగుతోందని విద్యుత్ శాఖ ఏడి తెలిపారు. ఇందులో భాగం గానే కుటాగుల్ల ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. అందులో 11 కెవి కుటాగుళ్ల టౌన్ తో ఆటో 11 కెవి శ్రీధర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారుల సహకరించాలని ఏడి కోరారు.

## బిఎస్ఎఫ్ జవాన్ భూ సమస్యను పరిష్కరించిన రెవిన్యూ అధికారులు



అమరాపురం,మేజర్ న్యూస్:: మండల పరిధిలోని ఉడుగూరు గ్రామ బిఎస్ఎఫ్ జవాన్ డి నరసింహామూర్తి తన భార్య వాళ్ళ తండ్రి భూమిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు వారి కుటుంబీకులు తమ భూమిని ఆక్రమించుకున్నారని సోషల్ మీడియా వేదికగా వైరల్ అయిన విషయం తెలిసిందే. స్పందించిన న్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి వారికి సంబంధించిన భూ రికార్డులను పరిశీలించిన రెవెన్యూ అధికారులు పోలీసు ప్రొటెక్షన్ ద్వారా తాసిల్దార్ లక్ష్మీనరసింహం మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ వారి సిబ్బందితో కలిసి బాధిత బిఎస్ఎఫ్ జవాన్ వారి మామ కదురప్ప కు అప్పగించడం జరిగింది. తాసిల్దార్ లక్ష్మి నరసింహ మాట్లాడుతూ బిఎస్ఎఫ్ జవాన్ వారి మామ కదిరప్ప భూమిని ఆక్రమణదారుల నుంచి 2 ఎకరాల 2 సెంట్లు భూమిని వారి ఎదురుగా జెసిబి తో చెదును చేసి సర్వేయర్ల ద్వారా సర్వే చేపించి హద్దులు హద్దులు సమేతం చూపించి భూ నకలు సమేతం బాధితులకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. స్పందించిన ప్రభుత్వ అధికారులకు ఈ సమస్యను పరిష్కరించడానికి సహాయపడిన మంత్రి నారా లోకేష్ మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫర్నీచర్ వితరణ



పరిగి మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలం పెద్ద రెడ్డి పల్లి గ్రామంలో డ్వాక్రా గ్రూప్ సభ్యులు కమిటీ హాల్ నందు కుర్చీలు మరియు టేబుల్స్ అవసరమని కోరగా అందుకు స్పందించి వెంటనే ఫర్నిచర్ ను తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాజీ సోమన్న ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామేశ్వర రెడ్డి డ్వాక్రా గ్రూపుల సిసి మహిళా సమైక్య లీడర్లు డ్వాక్రా గ్రూప్ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు పరిగి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దేశం గోవింద్ రెడ్డి బాలాజీ జూలారెడ్డి బి హరి కుమార్ శివకుమార్ జిఎస్ మంజు అక్కలప్ప సిద్ధారెడ్డి అశోక్ వీరేంద్ర వెంకటేష్ రెడ్డి నాగార్జున మంజు నాగరాజ్ , లక్ష్మీనారాయణ (లచ్చి), తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు పేటెంట్ జగన్ రెడ్డిదే!!

**- జగన్ రెడ్డి.. ప్రకాష్ రెడ్డికి మించిన వెన్నుపోటుదారులు లేరు!!**

**- ఓట్లు వేసిన పాపానికి ఐదేళ్లు నరకం చూపారు!! - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత..**



రామగిరి మేజర్ న్యూస్: రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి, వైసీపీకి మాత్రమే నని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని.. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆకుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు.

**కార్యకర్తలకు , ప్రజలకు వెన్నుపోటుదారుడు ప్రకాష్ రెడ్డే!!!**

2019ఎన్నికలకు ముందు ప్రకాష్ రెడ్డి ఏడ్చిన ఏడుపులు చూసి ప్రజలు ఓట్లు వేస్తే.. అటు సొంత పార్టీ కార్యకర్తలు, ఇటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ప్రకాష్ రెడ్డేనని ఎమ్మెల్యే సునీత అన్నారు. అధికారంలో ఉండగా.. కార్యకర్తల్ని పట్టించుకోలేదు సరికదా.. వారి భూముల్ని కాజేసిన తోపు ప్రకాష్ రెడ్డి.. ఇప్పుడు ఎక్కడ శవం కనిపించినా.. దానిపై రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాప్తాడులో ఏర్పాటవుతున్న జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెల్లగొట్టి.. ఈప్రాంత ప్రజలకు వెన్నుపోటు పొడిచింది కూడా ఆయనేనన్నారు. టీడీపీ హయాంలో రోడ్లు మంజూరైతే.. కమీషన్ల కోసం పనులు చేయకుండా అడ్డుకున్న వెన్నుపోటుదారుడు కూడా ప్రకాష్ రెడ్డేనన్నారు. ఇలాంటి వ్యక్తి నోటి నుంచి వెన్నుపోటు అనే మాట రావడం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే సునీత అన్నారు.

### మన ఇంటికి.. మన ఎమ్మెల్యే కార్యమ్రానికి

# ఎమ్మెల్యే కందికుంట శ్రీకారం

**- వైసీపీ ప్రజా క్షేత్రంలో పనికొచ్చే పార్టీ కాదు..అదో దోపిడీ పార్టీ**

**- జగన్ రెడ్డిని కదిరి గొడ్డలి వెంటాడుతూనే ఉంటుంది**

**- కళ్యాణదుర్గంను కాదని.. మిమ్మల్ని తప్పించినప్పుడే మీకు అర్థం కాలేదా? సోదరీ..**

**- ఏడాదిలో కదిరిని ఏమిఅభివృద్ధి చేశామో.. వివరాలు ప్రకటించిన ఎమ్మెల్యే**

**- మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్న్యూస్ :** తాము అధికారంలో ఉన్నామని, అందుకు బాధ్యతగా, ప్రజలకు జవాబుదారీగా ఉన్నామని, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కదిరిలో వెన్నుపోటు దినం అంటూ మాట్లాడడం జరిగిందని, కదిరి నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారని, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టాక ఏం అభివృద్ధి చేసిన వివరాలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వివరాలను మీడియాకు అందజేశారు. మంగళవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ నేడు ఉదయం కదిరిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆపై ఉదయం 10 గంటలకు తలుపుల మండలం పెద్దన్నవారి పల్లి గ్రామంలో మన ఇంటికి.. మన ఎమ్మెల్యే కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అధికారంలో ఉన్నామని ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించడం, ప్రజల సమస్యలు తెలుసుకోవడం, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు ఈ కార్యక్రమం ద్వారా కొనసాగిస్తామని తెలిపారు. సోదరి ఉషశ్రీ చరణ్ తమను ప్రశ్నించారని, ముందు మీ జగన్ అధికారంలో సయమంలోప్రజలను సిద్ధం సభలకు తరలించి మద్యం, డబ్బు, కుల, మత రాజకీయాలు చేశారని, అందుకే ఆయనను ప్రజ లు ఆయనను 11సీట్లకు పరిమితం చేశారన్నారు. తెనాలిలో గంజాయ్ బ్యాచ్ను పోలీసులు కొడితే..దళితులను కొట్టారంటూ నెగటివ్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ప్రజా క్షేత్రంలో ప్రజలను గౌరవించలేని పార్టీ వైసీపీ అని విమర్శించారు. వైసీపీ పార్టీ అంటే దోపిడీ పార్టీ అని, తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని డబ్బు, తండ్రి చావుతో ప్రాంతీయ పార్టీ పెట్టారని, బాబాయ్ హత్యను ఇతరులపైకి నెట్టేశారన్నారు. అందుకే మీ పార్టీని11సీట్లకే పరిమితం చేశారన్నారు. సోదరీ.. గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తామని అన్నారని, ఇక్కడ అలాంటి కార్యక్రమాలు లేవని.. ఇది కళ్యాణ దుర్గం నియోజకవర్గం కాదన్నారు. అసలు మీ అధ్యక్షుడికి మీపై నమ్మకం లేకనే మిమ్మల్ని కళ్యాణదుర్గం నుంచి తరిమేశారని విమర్శించారు. పెనుకొండ ప్రజలు మిమ్మల్ని ఛీ కొట్టారన్నారు. జగన్రెడ్డి అధికారంలోకి రాకముందు అమరావతినే రాజధాని అని, తాడేపల్లిలో ఇల్లు కట్టుకొంటున్నానని, అబద్దాలు చెప్పారని, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అంటూ ఐదేళ్ల పాటు వ్యవస్థలను కుప్ప కూల్చారని విమర్శించారు. లెవన్రెడ్డి మద్యం షాపులు కాకుండా డిషలరీలనే దోచుకొన్నారని విమర్శించారు. జగన్రెడ్డి చేసిన అప్పులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అసెంబ్లీలో వివరించడం జరిగిందని తెలిపారు. జగన్రెడ్డి కదిరి గొడ్డలి ఎప్పుడూ వెంటాడుతూ నే ఉంటుందని హెచ్చరించారు. ఐదేళ్ల కాలంలో ఎప్పుడైన తట్టెడు మట్టి వేసి రోడ్లను బాగు చేశారా? మండిపడ్డారు.




తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. ఈ నెలలోనే తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాలలోకి డబ్బులు వేయడం జరుగుతుందని, ప్రజలు తమను మరచిపోతారనే భయంతోనే జగన్రెడ్డి వెన్నుపోటు దినం అంటూ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు విమర్శించారు. ప్రజలు వైసీపీ మరిచిపోయారన్నారు. తాను 21 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నాని,కదిరి నియోజకవర్గంలో సాగునీరు కాదు..తాగునీటికి కూడా ప్రజలు ఇబ్బందులు పడేవారని, అలాంటిది హంద్రీనీవా పథకం ద్వారా నేరు చెరువులకు నీటిని నింపిన ఘనత మా ప్రభుత్వానిదే అన్నారు. సోదరీ ఉషశ్రీ మళ్లీ ఇక్కడ మీ నాయకులు, మీకు రాజకీయాలు చేసే అర్హత లేదని హితవు పలికారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు కె.ఎస్. బహావుద్దీన్, బాబయ్య, కొలిమి జిలాన్, చంద్రశేఖర్, ఆయూబ్, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత కల్గిన విత్తనం మాత్రమే రైతులకు అందాలి

**-ఎక్కడ నాణ్యతాలోపం ఉన్నా స్టాక్ వెనక్కు పంపండి**
**-వ్యవసాయశాఖ అధికారులకు**
**ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**



**రామగిరి మేజర్ న్యూస్** నాణ్యత కల్గిన వేరుసెనగ విత్తనం రైతులకు అందాలని వ్యవసాయశాఖ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ నిల్వలు ఉంచిన గోదాంని ఆమె పరిశీలించారు. స్థానిక వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నేతలతో కలిసి గోదాంని పరిశీలించారు. కొన్ని బస్తాలను తెరచి విత్తనం నాణ్యతను పరిశీలించారు. 1910క్వింటాళ్లు విత్తనం వేరుసెనగ రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 500క్వింటాళ్లు వేరుసెనగ గోదాంకి చేరిందని అధికారులు వివరించారు. అయితే ఒక బస్తాలో ఐదారు రకాల విత్తనం కలిసిందని ఓ రైతు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఆ బస్తాను కింద పోయించారు. ఒక్కో రకం విత్తనంని వేరుగా చేసి.. వాటిని జిల్లా కలెక్టర్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఇలాంటి విత్తనం వచ్చిన 907అనే లాట్ ను పూర్తిగా వెనక్కు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మన ప్రాంతంలో వేరుసెనగ చాలా కీలకమైన పంట అని.. విత్తనం నాణ్యతగా ఉంటేనే దిగుబడులు వస్తాయన్నారు. అందుకే ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు ఏజెన్సీలతో మాట్లాడి నాణ్యత విషయంలో రాజీలేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# జగన్‌ను మించిన వెన్నుపోటుదారుడు ఎవరూ ఉండరు

**వైసిపి నిరసన కార్యక్రమాలపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం**
**-ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేలా పని చేయవద్దని సూచన**



**బత్తలపల్లి మేజర్ న్యూస్** ఆం:ధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి మించిన వెన్నుపోటు దారుడు మరెవరు ఉండరని.. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తోందన్నారు. మరోవైపు వైసీపీ నాయకులు వెన్నుపోటు దినమంటూ చేపట్టిన కార్యక్రమంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత బాబాయికి గొడ్డలి పోటు వేసి కుటుంబం నుంచే వెన్నుపోటును ప్రారంభించారని శ్రీరామ్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతూ ఓవైపు అభివృద్ధి.. ఇంకోవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని శ్రీరామ్ అన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే అమలవుతున్నాయన్నారు. ఈ నెలలోనే అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు కూడా అమలు చేస్తారన్నారు. ప్రజలకు ఒక మంచి పాలన అందిస్తుంటే.. దొంగే దొంగ ఉన్నట్టుగా వైసిపి వెన్నుపోటు దినం కార్యక్రమాలు నిర్వహిస్తోందని శ్రీరామ్ అన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న వైసిపికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

# యోగాతోనే మంచి ఆరోగ్యం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** యోగాతోనే ఆరోగ్యం అని ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకోవాలని టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాల మేరకు మండల ఎంపిడిఓ నరేంద్ర కుమార్. ఆధ్వర్యంలో మండల స్థాయి యోగాంధ్ర సమావేశం నిర్వహించి యోగాసనాలు చేశారు. అలాగే మండల స్థాయిలో భాగంగా యోగాసనాలు పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పాల్గొనే అవకాశం ఉందని, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి, నిడిమామిడి, చంద్ర, శ్రీనివాసులు, గంగంపల్లి శుభహాన్, రమణ, బీజేపీ మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సురేష్, సంతోష్ కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగరాణి, పంచాయితీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మోసాల్ని ఎండకట్టేద్దాం

**పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమం పోస్టర్లు విడుదల**
**వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పిలుపు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : పెనుకొండ నియోజకవర్గంలో జూన్ 4వ తేదీన వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరగనున్న వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్‌ను పార్టీశ్రేణులతో కలిసి పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ గోరంట్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ప్రజల మద్దతుతో జరిగే ఈ నిరసన ర్యాలీను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ 365 రోజుల్లో ఒక్కహామీ నెరవేర్చని ప్రభుత్వం అని ఆరోపించారు. 2024 జూన్ 4న అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ తో పాటు మరో 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఏడాది గడిచినా ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు. అధికారంలోకి వచ్చాక వైఎస్సార్సీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు గల్లంతవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి లక్ష్యంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రఘురామిరెడ్డి, చరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, పోతుల రామకృష్ణ రెడ్డి, జడ్పీటిసి పాలే జయ రామ్ నాయక్, సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి, వార్డు సభ్యులు సుబహాన్, సాయి కృష్ణ, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, నాగరాజు, లక్ష్మీ నారాయణ యాదవ్ తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాల కోసం

# రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోండి..

**-వ్యవసాయ శాఖ ఇన్చార్జ్ అధికారి ఉదయ్ కుమార్**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం పరిధిలోని రైతులు వేరుశనగ విత్తనాల కోసం రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ ఇన్చార్జ్ అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 కు సంబంధించిన వేరుశనగ విత్తనాలు అవసరమైన రైతులు రైతు సేవ కేంద్రాలలో నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రామగిరి మండలానికి 1610 క్వింటాలు కేటాయించడం జరిగిందని ఇప్పటికే మండలానికి 500 క్వింటాళ్లు వేరుశనగ వచ్చాయని తెలిపారు. ఒక బస్తా 1674 రూపాయలు మూడు బస్తాలు కలిపి 5022 రూపాయలు అని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. వేరుశనగ విత్తనాల కోసం వచ్చే రైతులు ఆధార్ కార్డు పాస్ బుక్ , సెల్ ఫోన్ తప్పక తీసుకురావాలని ఆయన రైతులకు తెలియజేశారు. సోమవారం నుంచి మొదటి విడతను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# బక్రీదుకు పరిటాలశ్రీరామ్‌ను ఆహ్వానించిన మైనార్టీలు



ధర్మవరం అర్బన్ మేజర్ న్యూస్: ఈ నెల7న ధర్మవరంలోనిర్వహించే బక్రీదు పం డుగ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్పరిటాలశ్రీరామ్ను ధర్మవరం ముస్లీం మైనార్టీలు ఆహ్వానించారు. మం గళవారం అనంతపురంలోని పరిటాల క్యాంప్ కార్యాలయానికి ముస్లీం మైనార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నాగూర్ హుస్సేన్, ధర్మవరం ముస్లీం మైనార్టీ నాయకులు అత్తరహీం, రాళ్లపల్లిషరీప్,కాలబాష,రావులచెరువు కుళ్లాయప్ప,స్టార్ గోల్డ్ సలీం బాషా,ఖాజా,నజీర్,కాకర్ల బాష,ఇమాములు పరిటాల శ్రీరామ్ను కలిసి పుష్పగుచ్చం దించి బక్రీదు పండుగ సందర్భంగా నమాజ్‌కు రావాలని వారు ఆహ్వానించారు.

# రెండు రోజులు నీటిసరఫరా బంద్

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీకి సరఫరాఅయ్యే తాగు నీరు పైపులైన్ మరమత్తుల కోసం ఈనెల 6,7 తేదీలలో సరఫరా నిలిపివేయనున్నట్టు కమిషనర్ ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్నపల్లి ధర్మవరం వరకు పలు చోట్ల లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పోతుందని దీనితో పైపులైన్‌ను మరమత్తులు చేయడానికి ఈ నెల 6,7 రెండు రోజులపాటు జరిగిన సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, పైపులైన్మత్తుల అనంతరం తిరిగి వచ్చే తేదీ నుండి నీటి సరఫరాను పునరుద్దరణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున ప్రజలు సహకరించాలన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడండి



**ధర్మవరం అర్బన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సం ఖ్య పెంచేలా చూడాలని అద్యాపకులకు డీఐఈఓ సయ్యద్ మౌలా పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేపట్టారు. రికార్డులను పరిశీలిం చారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడా లని, ఈ ఏడాదిలాగే వచ్చే ఏడాది కూడా ఉత్తీర్ణత శాతా న్ని పెంచాలని ఆయన సూచిం చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, అద్యాపకులు పాల్గొన్నారు.

# యోగా వలన మానసిక ప్రశాంతత లభిస్తుంది

**- ఆర్డీవో మహేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** యోగా వలన మానసిక ప్రశాంత తోపాటు చక్కటి ఆరోగ్యం లభిస్తుందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో యోగా శిక్షణ తరగతులకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం యోగ అభ్యసనలు శిక్షకులతోపాటు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగాతో మానసిక ఒత్తిడి దూరము అవుతుందని, ప్రతిరోజు ప్రాణాయామం ధ్యానం చేయడం వలన ప్రయాణాల్లో వచ్చే మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలందరూ కూడా యోగాను అలవాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో శారీరక మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అలాంటి వాటికి యోగా ఒక్కటే పరిష్కారం అవుతుందని తెలిపారు. యోగా అనేది ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ప్రముఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ నెల 10వ తేదీన ధర్మవరంలో నిర్వహించే యోగాంధ్ర – 2025 కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని, ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరవుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త చెదారం



పరిగి మేజర్ న్యూస్: మండలంలోని పైడేటి గ్రామంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీలు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుకుంటున్న అధికారులు.గ్రామంలో నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి లేకపోవడం లక్షలు పెట్టి నిర్మించిన డ్రైనేజ్ జిల్లా పరిషత్ పాఠశాల దగ్గర నుంచి పైడేటి సర్కిల్ వరకు కలువు మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. సచివాలయం దగ్గర నుంచి ఎస్సీ కాలనీ అనుకొని ఉన్న డ్రైనేజీలో చెత్త చెదారం మురుగునీరు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది . పంచాయతీ సెక్రటరీ సంజప్ప ఇటీవలే ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్నారు.చెత్త నుంచి సంపద సృష్టించమని ప్రభుత్వం చెబుతున్న ఇతను మాత్రం సంబంధమే లేదు అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు మండలంలో పారిశుద్ధ కార్మికులు లేని పంచాయతీ పైడేటి నెంబర్ వన్ స్థానంలో ఉంది. ప్రజలు ఏమైపోతే నాకేమీ అనుకున్నాడేమో ఈ పంచాయతీ సెక్రెటరీ. గ్రామంలో సమస్యలను పరిష్కరించే అధికారులు లేకపోవడం వల్ల నివాసితులు తమ సమస్యలను ఎలా చెప్పాలో తెలియక జీవితాన్ని కొనసాగిస్తున్నారు ఉన్నతాధికారులు స్పందించి ఈ గ్రామంలో పర్యటించి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## కంచి సముద్రంలో కిశోర వికాసం కార్యక్రమం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి పంచాయతీ కంచి సముద్రం లో మంగళవారం లో అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ వికాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాపౌట్ అయినా బాలికలు కోసం కిషోర్ వికాసం లక్ష్యం, ఉపయోగాలపై వారికి వివరించారు. బాలికలకు ఎదురయ్యే సమస్య లపై అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. విద్య, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి 12 అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, కిషోర్ బాలికలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



పరిగి మేజర్ న్యూస్:మండలంలోని ఎప్పి రేషన్ షాపులో నిత్యావసర సరుకులను పంపిణీ కార్యక్రమాన్ని జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు రమేష్ మంగళవారం పుట్టగుర్లపల్లిలో పాల్గొన్నారు . మోద పంచాయతీలో మండల నాయకులతో కలిసి రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. ట్రక్ల ద్వారా ఇస్తున్న రేషన్ బియ్యం సకాలంలో కార్డుదారులకు అందకపోవడం వాటి కోసం నిరీక్షించడం తప్పించాలని ప్రభుత్వం భావించి ఆ వ్యవస్థను రద్దు చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎప్పి షాపు వద్దనే లబ్ధిదారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, బి చంద్రశేఖర్, యానిమేటర్ హనుమయ్య, జనసేన నాయకులు నరేష్, జనసేన బాలు, మూర్తి , పాపన్న, నారాయణ, నాగభూషణం, నరసింహ మూర్తి ,ఆనంద్, పాండు, కే శివ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కమిటీ చెల్లుబాటు కాదు.. పాత కమిటీనే కొనసాగుతుంది..

హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని నింకంపల్లి గ్రామంలో వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎంపిక చేసినట్లు కొంతమంది ప్రకటించుకున్నారని అయితే అది ఏ మాత్రం చెల్లుబాటు కాదని పాత కమిటీ యధావిధిగా కొనసాగుతుందని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసు రావు తో పాటు కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి ఏమాత్రం సంబంధం లేని రాయల్ గోపాల్ అనే వ్యక్తి కొంతమంది యువకులను ప్రోత్సహించి వివాదాలు సృష్టించి గొడవలు పెడుతున్నారని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఆలయ కమిటీని ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు.అయితే ఇటీవల కొంతమంది యువకులు పాత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించడం పద్ధతి కాదన్నారు.

## దివ్యాంగులపై దాడులు చేస్తే కఠినంగా శిక్షిస్తాం

### – అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు

అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం, ఉప్పరపల్లి పంచాయతీలోని సంతు గురు రవిదాస్ కాలనీలో దివ్యాంగ నాయకుని పైన ఉషారాణి మరియు అతని అనుచర వర్గం పదేపదే దూషిస్తూ ఇబ్బంది పెడుతున్న పరిస్థితుల్లో గత నాలుగు నెలల కిందట ఇటుకులపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ కి పిటిషన్ ఇవ్వడం జరిగింది. గత నాలుగు నెలల నుంచి కూడా సంబంధిత వ్యక్తుల పైన ఎటువంటి చర్య తీసుకోకుండా బాధితునికి అన్యాయం చేస్తున్న సమక్షంలో నిన్నటి రోజున ఎస్పీ కి పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ పిటిషన్ ఆధారంగా ఈరోజు డీఎస్పీ సంబంధిత వ్యక్తులకు, వికలాంగులకు అన్యాయం చేస్తే గాని చాలా ఇబ్బంది ఎదుర్కొంటారని ఒక స్టేట్మెంట్ రికార్డ్ చేసుకుని వారితో సంతకం పెట్టించి ఇకపై అతనికి ఏది ఇబ్బంది తలపెట్టిన చట్టపరంగా చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.

# లేపాక్షిలో మలేరియాపై అవగాహన ర్యాలీ



లేపాక్షి, మేజర్ న్యూస్:మండల కేంద్రంలో మంగళవారం లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండల వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం, అ పై మలేరియా నివారణ మాసోత్సవాలలో భాగంగా మలేరియా నివారణపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో నందు ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభం అయినందు వలన మలేరియా, సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన సూచనలు తెలియచేసారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే కొబ్బరి చిప్పలు, పాత టైర్ లు, రోళ్ళు మొదలైన వాటిలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని ద్వారా దోమలు గుడ్లు పెట్టి, లార్వా దశ కు రాకుండా నాశనం చేసి, దోమల వ్యాప్తి నీ అరికట్ట వచ్చున్నారు. ఇంటి ఆవరణ లో వేపాకు పొగ వేయడం ద్వారా దోమలను నివారించవచ్చని, రాత్రి సమయాల్లో దోమతెరలు వాడాలని ద్వారా దోమకాటు గురి కాకుండా రక్షణ పొందవచ్చు అన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డే- ఫ్రైడే పాటించడం వలన దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు. ఎవరికైనా మూడు రోజుల నుంచి చలితో కూడిన జ్వరం వస్తే సమీప హాస్పిటల్ లో చికిత్స చేయించు కోవాలని వైద్యాధికారి సూచించారు. కార్యక్రమం లో ఎం పి హెచ్ ఇ ఓ సుబ్రహ్మణ్యం, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మీ, ఎం ఎల్హెచ్పి లు,ఆరోగ్య సూపర్వైజర్లు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తూకంలో తేడాలు వస్తే డీలర్లపై చర్యలు



అగళి మేజర్ న్యూస్: ప్రభుత్వ చౌక ధర దుకాణాలలో నిరుపేదలకు అందించే బియ్యం, చక్కెర తదితర వస్తువులు పంపిణీలో తూకంలో తేడాలు వస్తే డీలర్ల పై చర్యలు తప్పవని తహసిల్దార్ సుబ్బారావు హెచ్చరించారు. మంగళవారం. తహసిల్దార్ కార్యాలయంలో హిందూపురం లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో మండలంలోని రేషన్ షాప్ యొక్క వేయింగ్ మిషన్ల కరెక్ట్ గా ఉన్నాయో లేదో చెక్ చేసి క్యాలిబ్రేషన్ చేసి కరెక్ట్ వేయింగ్ ఇచ్చే విధంగా తనిఖీ చేశారు. అదేవిధంగా యాప్ లో ఆన్లైన్ మిషన్ యొక్క నంబర్ను ఎంటర్ చేసి ఈ పాస్ మిషన్ నంబర్ను ఎంటర్ చేసి ఈపాస్ మిషన్ యొక్క పనితీరు వివరాలను ప్రింటింగ్ సక్రమంగా పనిచేస్తుందో లేదో అని తెలుసుకున్నారు. ఈపాస్ మిషన్ యొక్క సీరియల్ నంబర్ను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ఉన్న మొత్తం 26 షాపులలో వేయింగ్ మిషన్లు ఈ పాస్ మిషన్లను చెక్ చేసి ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది. రేషన్ షాపులలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ సక్రమంగా జరిగే విధంగా ప్రతి ఒక్క రేషన్ షాప్ వేయింగ్ మిషన్ చెక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ నాణ్యమైన బియ్యము,చక్కెర ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఎవరైనా స్టోర్ డీలర్లు తప్పుడు తూకాలు వేసినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. లబ్ధిదారుల నుంచి డీలర్లు బయోమెట్రిక్ తీసుకొని సరుకులు వచ్చే నెలలో ఇస్తామని ఇవ్వకపోవడంపై వంటివి ఫిర్యాదులు వస్తే డీలర్లపై చర్యలు తప్పవన్నారు. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాప్ లలోనే ప్రతి నెల 15వ తేదీ వరకు డీలర్లు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు రేషన్ షాపును డీలర్లు తెరచి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ హిందూపురం ఇన్స్పెక్టర్ శివశంకర్,తహసిల్దార్ సుబ్బారావు, సిఎస్డిటి భాగ్యలక్ష్మి, డీలర్లు రాజన్న, చిగనాగప్ప, బసవరాజు పవన్, పాల్గొన్నారు.

## పీఎంశ్రీ ద్వారా పాఠశాలల్లో సమగ్ర అభివృద్ధి..

### – సమగ్ర శిక్ష ఏపీసి టీ.శైలజ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పీఎంశ్రీ కి ఎంపికైన పాఠశాలల్లో నిధులను సద్వినియోగం చేసుకొని సమగ్ర అభివృద్ధి చేయాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ టీ.శైలజ పేర్కొన్నారు. స్థానిక జిల్లా సైన్స్ సెంటర్లో మంగళవారం ఎంఈఓ 2, ఇంజనీర్లు, పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి టీ.శైలజ, రాష్ట్ర పరిశీలకులు సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు సురేష్ కుమార్ పీఎంశ్రీ పథకం గురించి, పాఠశాలల్లో దీనికి సంబంధించిన విభాగాలను ఎలా ఏర్పాటు చేయాలో అన్న విషయాలను ప్రొజెక్టర్ ద్వారా వివిధ విషయాలను ఎంఈఓలకు వివరించారు. ఏపీసి శైలజ మాట్లాడుతూ.. మండల విద్యాధికారులు స్కూల్ గ్రాంటు, ఎమ్మార్సీ గ్రాంట్ మరియు సిఆర్పి గ్రాంట్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు . కేంద్ర ప్రభుత్వం పాఠశాలల సమగ్ర అభివృద్ధి కోసం పీఎం శ్రీ పథకాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని, ఇందులోని అన్ని విభాగాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ పథకంలో భాగంగా అటల్ టింకరింగ్ ల్యాబ్, క్రీడా మైదానాల ఏర్పాటు, డిజిటల్ బోధన కోసం కంప్యూటర్ ల్యాబ్, పరిశుద్ధ నీటి కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు వంటి సౌకర్యాల ద్వారా విద్యార్థులకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. అనంతరం పీఎంశ్రీ పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనుల స్థితి, యాప్ లో తలెత్తే సాంకేతిక సమస్యలు వాటి పరిష్కారం , భారత్ స్కౌట్ గైడ్స్ విభాగం ఏర్పాటు గురించి చర్చించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ మహమ్మద్ ఇక్బాల్ , డీఈ జయ రాములు, ఏపీవో నారాయణ స్వామి, టీసీఎస్ సాంకేతిక నిపుణులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనుమ మారమ్మ దేవి జాతర మహోత్సవం

### – హాజరైన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈర లక్కప్ప

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆ మీ దాల గొంది గ్రామపంచాయతీ పరిధిలోని టిడి పల్లి గ్రామంలో మంగళవారం కనుమ మారెమ్మ దేవి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మునిపల్లి నరసింహమూర్తి, జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్ అదేవిధంగా ఎంపీపీ కవిత సత్యనారాయణ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కనుమ మారెమ్మ అమ్మవారికి నాయకులు ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు శేషాద్రి గౌడ్, నాయకులు నారాయణస్వామి, తిమ్మారెడ్డి, దివాకర్, హనుమంత, నాగరాజు, గిరీష్, శశి, దాసు, చిరు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వెన్నుపోటుకు ఆద్యుడు చంద్రబాబు

## – నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వెన్నుపోటుకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు అని అన్ని వర్గాలను మోసం చేయడం ఆయన నైజమని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. మేయర్ మహమ్మద్ వసీం తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ నుండి నేడు నమ్మి ఓట్లు వేసిన ప్రజలు వరకు,అందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వెన్నుపోటు బాధితులే అన్నారు. గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రజలతో ఓట్లు వేయించుకుని యేడాది గడుస్తున్నా వాటి గురించి పట్టించుకోకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు అంటున్న సీఎం చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అని ప్రశ్నించారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను అందిస్తామని ఎన్నికల సమయంలో చెప్పారని యేడాది గడుస్తున్నా ఎందుకు సంపద సృష్టించలేక పోతున్నారన్నారు.అదే విధంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని,వాలేంటిర్ లకు 10 వేలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే రేషన్ వాహన డ్రైవర్లు,మద్యం షాప్ లలో పనిచేసే వారిని ,వాలేంటిర్ లను తొలగించి 3 లక్షల మంది ఉద్యోగాలు తీసేసి వారి పొట్టకొట్టారన్నారు.నాడు వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరుగా ప్రజల ఖాతాలలో సంక్షేమ పథకాల నిధులు జమచేసి ఆర్థిక భరోసా ఇచ్చారన్నారు .నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినా,ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు వైకుంఠ పాళీ అంటున్నారని విమర్శించారు.సూపర్ సిక్స్ హామీలు అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు నగరంలోని పాతురు చెన్నకేశవ దేవాలయం నుండి కలెక్టరేట్ వరకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే వెన్నుపోటు కార్యక్రమంను విజయవంతం చేసి ప్రభిత్వానికి బుద్ధి చెపుదామని పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు సాకే చంద్రలేఖ,కమల్ భూషణ్,వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు ,నాయకులు కుళ్లయిస్వామి, దాదు,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# ట్రిల్లిస్ బాదుడే బాదుడు...

మొదటి పేజీ తరువాయి

> ట్రిల్లిస్ విద్యా సంస్థలు అనుమతి తీసుకున్న కరికులం ఏమిటి.. తల్లిదండ్రులకు మభ్యపెట్టి చెబుతున్న కరికులం ఏమిటి.. బోధిస్తున్న కరికులం ఏమిటి..? ఇంతే కాదు పెద్ద బోగస్ అయిన క్యాష్ ఆన్ డిపాజిట్ యదేచ్ఛ ట్రిల్లిస్ దోపిడీ గురించి తెలియజేయాల్సి ఉంది.

అన్నట్టుగా వ్యవహరిస్తోంది. ప్రీ ప్రైమరీ ఎల్కేజీ యూకేజీ నుండే వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తుంది. ఈ విద్యాసంస్థల్లో ఎక్కడ ఫీజుల పట్టిక కానరాదు. నిర్దేశించిన ఫీజు విషయంలో తల్లిదండ్రులు ఏమాత్రం కన్సెక్షన్ అడిగినా.. మీ స్థాయికి సరిపోయే పాఠశాలల్లో చేర్చాలి కానీ ఇలాంటి హైఫై పాఠశాలల్లో అలాంటివి ఆడకూడదు అంటూ మనసు, ఆత్మాభిమానం చిముక్కుమనేలా మాట్లాడడం తీవ్ర అక్షయపణియం. లేని డిమాండ్ ఉన్నట్టుగా క్రియేట్ చేసి అడ్మిషన్లు చేయించుకుంటున్న ఈ విద్యా సంస్థలో దాగి ఉన్న లొసుగులన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు, వారి కంటే ముందు విద్యాశాఖ అధికారులకు తెలియజేయాల్సి ఉంది. అయితే ఇక్కడ విద్యాశాఖ అధికారులకు వాస్తవ విషయాలు తెలియదు అనుకోవడం పొరపాటే..

### అయినప్పటికీ...!!?

ట్రిల్లిస్ విద్యా సంస్థలు అనుమతి తీసుకున్న కరికులం ఏమిటి.. తల్లిదండ్రులకు మభ్యపెట్టి చెబుతున్న కరికులం ఏమిటి.. బోధిస్తున్న కరికులం ఏమిటి..? ఇంతే కాదు పెద్ద బోగస్ అయిన క్యాష్ ఆన్ డిపాజిట్ యదేచ్ఛ ట్రిల్లిస్ దోపిడీ గురించి తెలియజేయాల్సి ఉంది.

# 'సూర్య' కథనానికి స్పందన

## అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు నోటీసులు



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో " నిర్లక్ష్యానికి నిలువుటద్దం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి " అనే శీర్షిక ప్రచురితమైన కథనానికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు స్పందించారు. కథనానికి సంబంధించి బాధ్యులైన ఏఎంసి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నరసింహారెడ్డికి నోటీసులను అందించామని మంగళవారం ఆయన తెలియజేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిర్లక్ష్యాన్ని వహిస్తున్న వారు తగిన చొరవతో తమ విధులను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు.

# యోగాతో ఒత్తిడి దూరం : డిఎంఅండ్‌హెచ్ఓ



**అనంతపురం, మేజర్ న్యూస్:** యోగాసనాలు వేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి తెలిపారు. మంగళవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ వద్ద యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చున్నారు.అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద, ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 700 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు ఫిరోజ్, నరసింహారావు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిఐపిఆర్ఓపి. గురుస్వామి శెట్టి, డిసిఓ అరుణకుమారి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వివేకానంద యోగ కేంద్రం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. రామ్ కుమార్, డా. లాల్యా నాయక్, డా. భాస్కర్, వివేకానంద ఆర్ట్స్ కాలేజీ యోగ కేంద్రం యోగ మాస్టర్ వై ఆంజనేయులు, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, హిందూపురం టౌన్


# వృద్ధులు, వికలాంగులు ఆందోళన పడొద్దు.. ఇళ్ల వద్దనే రేషన్ సరుకులు పంపిణీ

## – అనంతపురం అర్బన్ తహశీల్దార్ హరికుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ మండలంలోని ప్రతి ప్రభుత్వ చౌక దుకాణల పరిధిలోని 65 సంవత్సరాల నిండిన ప్రతి వృద్ధుడు, మంచానికే పరిమితమైన వికలాంగుల అందరికీ ఇళ్ల వద్దకే వెళ్లి దుకాణాల డీలర్లు రేషన్ సరుకులు తప్పనిసరిగా పంపిణీ చేయాలని అర్బన్ తహసిల్దార్ హరికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల 1 తేదీ నుంచి 5వ తేదీ వరకు వృద్ధులు, వికలాంగులకు కేటాయించిన సరుకులను రేషన్ డీలర్లకు ఇళ్ల వద్దకే వెళ్లి అంద చేస్తారని, మిగిలిన కార్డుదారులందరికీ ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలలోనే ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు చౌక దుకాణాలలో రేషన్ సరుకులు అందజేశారని తెలిపారు. అర్బన్ మండలంలోని అన్ని చౌక ధాన్య దుకాణాలలో కార్డుదారులకు సరిపడా రేషన్ సరుకులు ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందవద్దని ఆయన తెలియజేశారు. రేషన్ సరుకుల పంపిణీలో ఏవైనా సమస్యలు ఉంటే అర్బన్ తహసిల్దార్ కార్యాలయ కమాండ్ కంట్రోల్ సెంటర్ సెల్: 7842313116, జిల్లా కలెక్టర్ కార్యాలయ కమాండ్ కంట్రోల్ సెంటర్ సెల్: 8500292992 కు ఫోన్ చేయాలని తహసిల్దార్ హరికుమార్ తెలియజేశారు.

# భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరికలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని 17వ వార్డు చెందిన చెన్నారెడ్డి వారి మిత్రబృందం భారీగా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు వీరికి పార్టీ కండువాలు కప్పి, వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% 2024 జూన్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ ప్రజల చరిత్రలో మరిచిపోలేని రోజు. ఇది రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డి గారి శాసనాన్ని తిరస్కరించిన, ప్రజా ఆగ్రహం తాళాలను తెంపిన, ఒక నిజాయితీగల నాయకుడైన సత్యకుమార్ యాదవ్ కి విజయాన్ని అందించిన ప్రత్యేకమైన రోజు, అని పేర్కొన్నారు. ధర్మవరం అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ రూ. 35 కోట్లతో ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్,10 పడకల డయాలసిస్ సెంటర్ స్థాపన,రూ. 23 లక్షలతో ఏరియా ఆసుపత్రి రోడ్ల నిర్మాణం,100 పడకల ఆసుపత్రిని 150 పడకలకు విస్తరణ, రామ్ నగర్, మాత్మ గాంధీ నగర్‌లో హెర్బల్ పార్కులు (కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ మద్దతుతో ఏర్పాటు చేయనున్నారు. అలాగే హరీష్ బాబు గారు మాట్లాడుతూ హరీష్ బాబు బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం వద్ద విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి, ముగ్గులు వేసి, పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ఎస్టి మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ నాయక్, మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిగిచెర్ల ఆదినారాయణ, మహిళా నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐను సస్పెండ్ చేయాలి

**- బీసీవై పార్టీ తాడపత్రి ఇన్చార్జ్ డాక రాజు**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** సిఐని సస్పెండ్ చేయాలని బీసీవై పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇంచార్జ్ డాక రాజు సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ విజయవాడలో ధర్నా చౌకు వద్ద డీఎస్సీ లో నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తుంటే పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విధంగా సీఐ సత్యనారాయణ బీసీవై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ పై రౌడీల ప్రవర్తించిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. సిఐ సస్పెండ్ అయ్యేవరకు మా పోరాటం ఆగదని అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కు వెన్నంటే ఉండి పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. అలాగే డీఎస్సీ నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ




**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు మండలంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల అధ్యక్షులు దూద్ వలి, కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి హాజరై సభ్యత్వ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ దూరదృష్టితో పార్టీ సభ్యత్వం తీసుకు న్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5లక్షలు బీమా అందించే భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు దాదావలి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీడీపీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

**తాడిపత్రి మేజర్ న్యూస్:** నేడు బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. వైయస్సార్సీపి దుష్ట పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీని గెలిపించిన సందర్భంగా పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ నేడు బుధవారం ఉ 10:30గం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఘన నివాళి అర్పించిన అనంతరం ప్రారంభం అవుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంస్థల సభ్యులు, జెసి అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం జెసి ఇంటి వద్ద విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సీనియార్టీ - వేకెన్సీ జాబితాలలోని సమస్యలను పరిష్కరించి వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

**ఏపీటీఎఫ్ డిమాండ్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** పాఠశాల సహాయకుల సీనియార్టీ జాబితాలు, వేకెన్సీ జాబితాలు విడుదల చేసి గ్రీవెన్స్ కొరకు కనీసం ఒకరోజు సమయం ఇవ్వకుండా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేసి వెబ్ ఆప్షన్లు ఇవ్వమని వేధించడం సరికాదని ఉపాధ్యాయుల నుండి వచ్చిన గ్రీవెన్సు స్వీకరించి సీనియారిటీ మరియు వేకెన్సీ జాబితాల సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్ డిమాండ్ డిమాండ్ చేశారు. డీఈఓ కి పై సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వల్ల జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప నాయకులు గురు రాజ్ నాగేంద్ర ఈశ్వరయ్య భాగ్యరాజ్ దాసరి మురళి ఓబులేసు చిదంబరయ్య వెంకటరామిరెడ్డి చక్రి రాజశేఖర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరల కప్ప.**

**మడకశిర,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుపరచకుండా, రాష్ట్ర ప్రజలను మోసం చేయడంతో కూటమి ప్రభుత్వంపై నిరసనగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం బుధవారం పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈ ర లక్కప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రాష్ట్ర,మాజీ వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల కన్వీనర్లు ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్లు సర్పంచులు, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ లు, మాజీ ఆయకట్టు ప్రెసిడెంట్లు, మాజీ సచివాలయ కన్వీనర్లు, మాజీ డీలర్లు,ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి నాయకులకు సమన్వయకర్త ఈరలక్కప్ప సూచించారు.

## వేరుశనగ కాయల నాణ్యతను పరిశీలించిన టిడిపి నాయకులు..



**రామగిరి మేజర్ న్యూస్-** ఖరీఫ్ సీజన్ లో ప్రభుత్వం వారు వేరుశనగ కాయలు సబ్సిడీ కింద పంపిణీ చేయడం జరుగుతుంది. అలాగే రామగిరి మండలానికి ప్రభుత్వం వారు అందించే వేరుశనగ కాయలను మంగళవారం మండల టిడిపి నాయకులు మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, జిల్లా కార్మిక ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు, రాప్తాడు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి కె విశ్వనాథ్ , హార్టికల్చర్ అసిస్టెంట్ భరత్ తో కలిసి వేరుశెనగ కాయల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులందరూ వేరుశనగ కాయలు కావలసినవారు రిజిస్ట్రేషన్ చేసుకుని తీసుకోవలసిందిగా కోరుచున్నాము. వేరుశనగ కాయలు 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2790/- కాగా, 40 శాతం సబ్సిడీ పోను రైతు వాటాగా రూ.1674/-రైతులు చెల్లించవలసి ఉంటుంది. మూడు బస్తాల కు రైతు వాటా రూ.5022/-0 చెల్లించవలసి ఉంటుంది. కావున రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నాము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు పూజారి చిన్న ఆకులప్ప , గొల్ల నరసయ్య, గొల్ల గోవర్ధన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సూపర్ 6 పథకాలను వెంటనే అమలు పరచాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు ఏపీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ అయిన సూపర్ 6 పథకాలను వెంటనే అమలు పరచాలని మంగళవారం గుత్తి ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు సంతోష్ లు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఎన్ డి ఏ కూటమి ఏపీ ప్రజలకు సూపర్ 6 పథకాలు ప్రజలకు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కాలం అవుతున్న వాటిని అమలు పరచడం లేదు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం నుండి నేడు ఎన్ డి ఏ ప్రభుత్వం వరకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికైనా సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి రమేష్, సిపిఐ పట్టణ మండల సహాయ కార్యదర్శిలు నజీర్, మధు, నరసింహ చారి, మహిళా సంఘం నాయకురాలు మహమ్మద, మహిళా నాయకురాలు మబ్బి, సీనియర్ నాయకులు డానియల్ షఫీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటరాముడు, సిపిఐ ఏఐటియూసి నాయకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గోవధ నిషేధ చట్టం అమలు చేయండి

**- జిల్లా గోరక్ష ప్రముఖ నరసింహారెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో గోవదలను అడ్డుకొని, గోవధ నిషేధ చట్టంను పక్కాగా అమలు చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ చౌదరి జిల్లా కార్యదర్శి నరేంద్ర కుమార్ జిల్లా గోరక్ష ప్రముఖ నరసింహారెడ్డి జిల్లా ఎస్పీ రత్నాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గోవదలు అధికమయ్యాయని, గోవా నిషేధ చట్టం తూతూ మంత్రంగా నడుస్తోందని, దీనివల్ల పశు వులు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. అదేవిధంగా బక్రీద్ సందర్భంగా గోవదలను అడ్డుకోవాలని, గోవా నిషేధ చట్టమును అమలు చేసే విధంగా చర్యలు గైకొనాలని వారు తెలిపారు. ఇప్పటికే పలు మండలాలలో ఆవులు, ఎద్దులు, చిన్న పెద్ద అని తేడా లేకుండా వాటిని చంపి మాంసరూపమైన ఇతరులకు అమ్మడం జరుగుతుందని తెలిపారు. కావున ఇప్పటికైనా గోవులను సంరక్షించే దిశగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంగముని, కోశాధికారి ప్రకాష్ రావు, విభాగ బజరంగ్దళ్ సంయోజక్ నవీన్ కుమార్, మురళీమోహన్ రెడ్డి, పుట్టపర్తి ప్రకండ అధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి ఆక్కుల రెడ్డి పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు న్యాయం చేయాలి..

## - జిల్లా కలెక్టర్ బి వినోద్ కుమార్ కు బీసీఆర్ దాస్ విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలోని సర్వే నెం. 41-1, 41-3బి, 41-3, 41-5 లో పట్టాలు ఉన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు. ఇళ్ల స్థలాల హద్దులు చూపించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ బి వినోద్ కుమార్ ను మంగళవారం ఆయన ఛాంబర్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బీసీ ఆర్ దాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ,కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ 2010లో కురుకుంట గ్రామపంచాయతీలోని పై సర్వే నంబర్లలో 278 మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు అప్పటి రెవెన్యూ అధికారులు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని, ఆ తర్వాత ఇళ్ళు నిర్మాణానికి అర్జీలు ఇచ్చాము, కానీ పని జరగలేదని, ఆ తర్వాత ఆర్డిటి సంస్థతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాల కోసం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు డబ్బులు పోగు చేసి రూ.3,30,000లు రాప్తాడు కెనరా బ్యాంకులో డిపాజిట్ చేశామన్నారు. ఆ తర్వాత ఫాదర్ వీన్సెంట్ ఫెర్రర్ చనిపోవడం, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం పట్టాలు పొందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల స్థలాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో అప్పటి రూరల్ సర్వేయర్ ప్రతాపరెడ్డి మా ఇళ్ల స్థలాలకు సబ్ డివిజన్ మార్చి మాదిగలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.కోర్టులు, పట్టాలు రద్దయాయి అంటూ ప్రభుత్వానికి 5 ఎకరాల భూమి కొనిచ్చినందున... సీలింగ్ భూమి ఇచ్చిన వారు మమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి కారణం సర్వేయర్ ప్రతాప్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు న్యాయం చేస్తారని సంపూర్ణ నమ్మకముందని, ఇటీవలే కోట్లు పెండింగ్లో లేని 41-1 లోని స్థలాన్ని ఆర్డీవో మూడు రోజుల వచ్చి కొలతలు వేసి హద్దులు కూడా చూపించారని.... దీనిపై కలెక్టర్ కి రిపోర్ట్ ఇస్తానని కూడా తెలిపారన్నారు. కావున తమరు స్పందించి ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఇళ్ల స్థలాల విషయంలో చొరవచూపి వెంటనే న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసనాయన కుంట సూరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక వసతులతో కూడిన దోబిఘాట్లను ఏర్పాటు చేయాలి..

## - కలెక్టర్‌కు రజక వృత్తిదారుల సమాఖ్య నాయకుల వినతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: మౌలిక వసతులతో కూడిన ధోబిఘాట్లను ఏర్పాటు చేయాలని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ కు మంగళవారం కలెక్టరేట్లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. లింగమయ్య, జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ మాట్లాడుతూ జిల్లాలో రజకులు మైల బట్టలు ఉతకడానికి సరైన నీటి సౌకర్యం లేక, దోభి ఘాట్లు లేక, ఉపాధి లేక కుటుంబాలను, పోషించుకోలేక పిల్లలను, చదివించుకో లేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి దుర్భర జీవితాలు, అనుభవిస్తున్నారన్నారు. పంచాయతీ రాజ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఫండ్ జనరల్ ఫండ్ కింద బుక్క రాయసముద్రం మండలంచాకలి ఐలమ్మ కాలనీ,గార్లదిన్నె మండలం కల్లూరు,పామిడి, యాడికి గ్రామంలో, యాడికి మండలం కుప్పాల గ్రామములో, శింగనమల్ల సోధన పల్లి ,పెద్దవడుగూరులో ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వాస్తు పండిత్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో ఉచిత వాస్తు సలహాలు

## - పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమంలో వాస్తు పండిత్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వాస్తు సలహాలను అక్కడికి వచ్చిన ప్రజలకు స్వామివారు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ, ప్రతినెల మూడవ తేదీన శ్రీ భూమానంద ఆశ్రమంలో ఉచిత వాస్తు సలహాలను అందిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. నూతన గృహ ప్లానింగ్ లు, వాస్తు దోషాలు ఉన్న గృహాలకు అదేవిధంగా ఇతరాత్ర సమస్యలు ఉన్న గృహాలకు ఉచితంగా వాస్తు సలహాలను అందజేసి సమస్యలను పరిష్కరిస్తామని వాస్తు పండిత్ ధనుంజయ స్వామి తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు భూమా నందా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తద్వారా వాహనదారులు, బాటసారులు భక్తాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ధనుంజయ స్వామి తెలిపారు.

# జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యను అందించండి.

## - జిల్లా కలెక్టర్‌కు నాయకుల వినతి
## - సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్
## - వెంటనే జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశాలు



అనంతపురం మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో పత్రికల్లో, మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని నాయకులు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. APWJF ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో పలు పత్రికలు మీడియా ఛానల్లో పనిచేసే జర్నలిస్టులు కలెక్టరేట్ లో కలెక్టర్ వినోద్ కుమార్ ని కలిశారు. జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలలతో ఉచిత విద్య అవకాశం కల్పిస్తు ప్రత్యకమైన సర్క్యులర్ ఇచ్చి ఉందని.. అయితే గత కొన్నేళ్లుగా ఇది పూర్తి స్థాయిలో అమలుకు నోచు కోలేదన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన కలెక్టర్లు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ఉచిత విద్యపై ఆదేశాలు జారీ చేసినా అది చాలా మందికి అందలేదన్నారు. ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వం చేరవేస్తూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్య జీవో అమలు కావడం లేదన్నారు. ఈ ఏడాది ఉచిత విద్యపై ఉత్తర్వులు ఇవ్వడంతో పాటు అది విధిగా అమలయ్యే విధంగా చూడాలని కోరారు . దీనిపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అన్నది చాలా న్యాయమైన డిమాండ్ అని... దీనిని ఈ ఏడాది కచ్చితంగా అమలు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు వెంటనే డిపిఆర్ఓ సిబ్బందిని పిలిపించి... బుధవారం నుంచి జర్నలిస్టులో పిల్లలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకోవాలని అక్కడికక్కడే ఆదేశించారు. జర్నలిస్టులు అందించిన వివరాలన్నిటిని సమగ్రంగా పరిశీలించి సంబంధిత పాఠశాలలకు డీఈఓ ద్వారా ఆదేశాలు ఇస్తామని కలెక్టర్, నాయకులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. దరఖాస్తుల ద్వారా డిపిఆర్ఓ కార్యాలయంలో వివరాలు అందజేయాలనీ చెప్పారు.ఈ ఆదేశాలను ఎవరైనా సంబంధిత పాఠశాలలపై చర్యలు కూడా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, మీడియా ప్రతినిధులు వేణుగోపాల్, ఇండియన్ ఎక్స్ ప్రెస్ , నగేష్ సూర్య జయప్రకాశ్ బిఆర్ కె న్యూస్, సుధాకర్ ప్రజాశక్తి, విజయ్ కుమార్ ఐ డ్రీమ్,
తిమ్మప్ప ప్రజాశక్తి తదితరులు పాల్గొన్నారు.

# కూడేరులో తాగునీటి బోరును వేయించిన మంత్రి పయ్యావుల కేశవ

## - గ్రామ సర్పంచ్, తెదేపా నాయకులు..



కూడేరు మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రంలోని కూడేరుగ్రామపంచాయతీ బోర్లలో నీరు లేక కూడేరు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనచుండగా, గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ ఆధ్వర్యంలో నాలుగు ట్యాంకర్ల నందు మంచినీటిని ఏర్పాటు చేస్తుండగా, ప్రజలకు అరకురగానే నీరు లభించడంతో మహిళలు తాగునీరు కోసంఖాళీ బిందెలతో సోమవారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ నీటి సమస్యపై గ్రామ సర్పంచ్ మీ నుగ లలితమ్మ, భర్త చిన్న ఈశ్వరయ్య తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కూడేరు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించిప్రత్యేక చొరవ తీసుకున్నారు. వెంటనే సోమవారం రాత్రి కుడికాలువ కింద గ్రామ సర్పంచు మరో బోరువేయించారు.పుష్కలంగా తాగునీరు బోరులో వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులుతో పాటు గ్రామ సర్పంచ్ లలితమ్మ తెలియజేశారు.పయ్యావుల శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి కేశవ్ ఆదేశాల మేరకు తక్షణం గ్రామస్తుల తాగునీరు అవసరాలు తీర్చాలని ముమ్మర ప్రయత్నాలు చేసామన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి సూచనల మేరకు వెంటనే ఈ బోరు నీళ్లను గ్రామపంచాయతీ పైపులైనుకు కనెక్షన్ చేసి తాగునీరు ప్రజలకు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బాటా వెంకటేష్, బొమ్మయ్య, జయ ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపిటిసి భాస్కర్ గౌడ్, శ్రీధర్ నాయుడు, అంకె ఎర్రిస్వామి, గొల్ల వెంకటేష్ యాదవ్, ముని, కలందర్, నారాయణస్వామి స్థానిక తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో దళిత డాక్టర్‌పై దాడి..

## - దళిత డ్రైవర్ ను డోర్ డెలివరీ చేసిన పుడు దళితులు గుర్తు రాలేదా.
## - వైసీపీ నాయకులపై ఘాటు వ్యాఖ్యలు. - టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు.



మడకశిర మేజర్ న్యూస్:గంజాయి మత్తులో లో కానిస్టేబుల్ పై దాడి చేసిన యువకుల కులం అడ్డుపెట్టుకొని కుల రాజకీయం చేయడం దారుణమని, చట్టం ఎవరికీ చుట్టం కాదని టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో ,ఎమ్మెల్సీ అనంతబాబు ను ఎందుకు ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించలేదని అదేవిధంగా తోట త్రిమూర్తులు దళితులు శిరోముండనం కేసులు లో దోషిగా తేలిన పార్టీ నుండి ఎమ్మెల్సీ పదవి నుంచి ఎందుకు తొలగించలేదన్నారు. గతంలోమంత్రి విశ్వరూప్ కుమారుడు దళితుడిని చంపి జైలు కు వెళ్ళినా అతని పార్టీ నుండి సస్పెండ్ చేయలేదన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో అనేక దాడులు, అఘాయిత్యాలు దళితులు పై వైసీపీ నేతలు చేసిన వాళ్ళ పై చర్యలు తీసుకోకుండా నేడు దళితులు పై ప్రేమ ఉన్నట్లు మాట్లాడడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దళిత డాక్టర్ సుధాకర్ ని నడి రోడ్డు పై కొట్టిన ప్పుడు వైసీపీ లో ఉన్న దళిత నాయకులు ఎందుకు స్పందించలేదన్నారు. ఈరోజు గంజాయి మత్తులో కానిస్టేబుల్ పై దాడి చేసిన వారికి పోలీసులు కొట్టారని రౌడీ షీటర్ లకు వైసీపీ నాయకులు మద్దతుగా మంగళవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరామర్శించడానికి వెళ్లడం దేనికి సంకేతం. రౌడీ షీటర్ లకు మద్దతు తెలపడం ఇప్పటికి అయినా వైసీపీ నాయకులు మానుకోవాలని జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మురళి బాబు తెలిపారు.



## గో రక్షణ చట్టాలు కఠినంగా అమలు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:హిందువులకు ఆరాధ్య దైవమైన సకల దేవతలకు నిలయంగా భావిస్తూ నిత్యం పూజ చేసే గోమాతకు రక్షణ లేకుండా పోయింది. గోవధ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా గోరక్షా ప్రముఖ్ సోమశేఖర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య, ఉపాధ్యక్షులు రమణబాబు, జిల్లా కార్యదర్శి విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి, జిల్లా ఎస్పీ కి గోరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గో సంరక్షణ చట్టం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో 1971లో అమలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ అమలులో ఉంది. గో సంరక్షణ చేస్తున్న వాటికి ప్రత్యేక రక్షణ కల్పించాలి. గోవధ శాలలను మూసివేయాలి. బక్రీదు, ఇతర ముస్లింల పండగలకు గోవధలను చేస్తున్నారు. వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేవాదాయ శాఖ వారు ప్రతి దేవాలయాలను గోసంరక్షణలో ఏర్పాటు చేయాలన్నారు. ముస్లింల పండగలప్పుడు వాహనాలలో గోవులను, ఎద్దులను లేగ దూడలను తరలిస్తున్న వాహనాలను సీలు చేసి వాహన యజమానికి జరిమానాలతో పాటు జైలు శిక్ష లాంటి కఠిన చర్యలను చేయాలన్నారు. ప్రతి జిల్లాలోనూ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి గోవులను తరలిస్తున్న వాహనాలపై ఉక్కు పాదం మోపాలన్నారు. ప్రభుత్వం అనుమతులు లేని కబేళాలను మూసివేయాలన్నారు. దేవాలయాలలో గోవుల వేలం పాటలో అన్యమతస్తులకు పాటలో పాల్గొనకుండా చేయాలన్నారు. జిల్లా అధికారులు పోలీసు శాఖ కూ సంరక్షణ, విశ్వహిందూ పరిషత్ లతోపాటు మరిన్ని సంస్థలు పండగ రోజున గోవులను తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.

## పేకాట స్థావరంపై పోలీస్ దాడులు

### - నలుగురు అరెస్ట్, రూ. 4,690 లు నగదు స్వాధీనం

తాడిపత్రి మేజర్ న్యూస్:పేకాట స్థావరంపై తాడిపత్రి రూరల్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని వంగనూరు గ్రామ పరిసరాల్లో పేకాట స్థావరంపై సిఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4,690 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పచ్చదనంపై కక్ష

### - గుట్టుచప్పుడు కాకుండా తరలించేందుకు యత్నం
### - ఏపుగా పెరిగిన ఏళ్ల తరబడి ఉన్న చెట్లను నరికేసిన వైనం
### - అధికార యంత్రాంగం ప తీవ్ర విమర్శలు - నీతులు చెప్పడంలో ఘనులు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పచ్చదనం పై అధికార యంత్రాంగం తమ కక్షను పెంచుకున్నారు. ఏకంగా ఏళ్ళ వయస్సు ఉన్న చెట్లను కనీస కనికరం లేని వారు వాటిని నిర్దాక్షిణ్యంగా నరికేశారు. ఏకంగా గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యవహారాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి బయటికి తరలించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విశ్రాంతి ధామం నిర్మిస్తున్నామని హడావుడి చేసిన అధికారులు ఎలాంటి అనుమతులు తీసుకున్నారా లేదా అనేది కనీస జ్ఞానం లేకుండా అటవీ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారా అనే విధంగా ఏకంగా చెట్లను నరికి గుంపుగా చేశారు. పర్యావరణ వాదులు పర్యావరణ పరిరక్షణ వాదులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికారుల వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణాలు చేస్తున్నప్పటికీ పచ్చదనం పై కక్ష సాధింపు చసి నిర్మాణాలు చేపడు తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారుల కనుసన్నలలోనే ఈ మొత్తం వ్యవహారం కొనసాగుతోందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇందులో భాగంగా అటవీ శాఖ అధికారుల అనుమతితో బహిరంగ టెండర్ నిర్వహించి వాటిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆదాయంగా చేకూర్చాల్సిన నిబంధనలు ఉండగా నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కి తమ స్వార్ధ ప్రయోజనాలతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కల్పిస్తున్నారని విమర్శిస్తున్నారు.

గతంలోనూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇనుప ప్లాస్టిక్ మూలన పడి ఉన్న వేస్టేజ్ ను గుట్టుచప్పుడు కాకుండా తరలించేశారు. వాటికి సంబంధించి కథనం ప్రచురించిన తరువాత ఎలాంటి నివేదికలు సమర్పించకుండా కేవలం ఏపీ ఎం ఎస్ ఐ డి సి వారికి అందించామని చెబుతూ చేతులు దులుపుకున్నారు. వీటికి



సంబంధించి జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి ఎలాంటి సమాచారాన్ని అందించకుండా తప్పుడు సమాచారంతో వారిని కూడా బోల్తా కొట్టించే ఘనులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

